
7649

"రాములవారు ఈజిప్టుదేశపు ఫెరో"

యనెడి యభిప్రాయ విమర్శనము

—:○:—



కిడాంబి వెంకటశేషాచార్యులు.

ప్రఖ్యాతాభిప్రాయములు.

శ్రీమద్వాల్మీకి రామాయణమును గూర్చి కొంతకాలమునకు పూర్వముండిన పాశ్చాత్య, స్వదేశ ప్రముఖాభిప్రాయములను, ప్రసిద్ధ పత్రికాభిప్రాయములును సంగ్రహముగాను, కొందరాధునిక ప్రముఖుల యభిప్రాయములు పూర్తిగాను యిందు ముందు గాన్పింపబడియె.

Jules Michelet (The French historian in his Bible of Humanity).

"The year 1863 will always be to me dear and bleseed' for in it I privileged to read for the first time the great sacred poem of India—The devine Ramayana.

——"Oh! the sweet poem——Oh! enrapturing song! How it imitates nature! How clearly we see the long history! It lives under our very eyes".

'Happy he who reads this book entire——He who reads the Ramayana is absolved from all his sins"

"The last expression is no delusion of fancy. This great stream of poetry sweeps away our abiding sinse.

—— Every thing is narrow in the west - Greece is so small that I am stifled in it——Let me glace at the side of high Asia towards the deep Orient. There I have my immens. poem as vast as the Indian Sea blessed and adorned by the sun—a book of divine harmoney, where nothing jars. A calm peace pervades it, and even in the midst of battle described in it we receive an infinite sweetness, a boundless brother hood when extends to every living thing; an ocean without bottom or shore, full of love, pity and elemency. I have found that forwhich I was looking——the Bible of goodness.

——"The agreeing diversities deck themselves with a commingling charm.......A common meloddy emerges. **This is the RAMAYANA.**

Jules Michelet.

శ్రీయుత మల్లాది వెంకటరత్నంగారు వ్రాసిన "Rama tne Greatest Pharo of Egypt" అను గ్రంథమును జాగ్రతగా చదివితిని. మతము విజ్ఞానమును పెంపొందించుటకు ఉపయోగించు కొనవలయునుగాని, విద్వేషము దురభిమానము పెంపొందించుటకు వినియోగించకూడదు. అట్టిచో పరమేశ్వరునియిచ్ఛకు వ్యతిరేకించిన వారమగుదుము. వెంకటరత్నగారిపుస్తకము కేవలము హిందూమత ద్వేషమువల్ల వ్రాయబడినట్లున్నదిగాని సరి అయిన నిదర్శనములు హేతువులమీద ఆధారపడియుండ లేదు.

«కొత్తబిచ్చగాడు పొద్దెరుగడు' అనెడి సామెత వీరియందు సార్థకమైనది

ఇట్టిగ్రంథమును సహేతుకముగా విమర్శనచేసి, అనాది గ్రంథములను పూర్తిగా పరిశీలనచేసి, రామాయణము క్రీస్తుశకము పూర్వం చాలాశతాబ్దముల క్రిందటి హిందూరాజుల చరిత్రముకాని వేరుకాదని నామిత్రులగు శ్రీకడాంబి వెంకటశేషాచార్యులగారు వ్రాసినవిమర్శన గ్రంథముయెంతయు కొనియాడతగి యున్నది. విమర్శనము మృదు మధురశైలిలో వ్రాయబడి సరియైన హేతువులతో ఖండనము నిరూపణచేయబడినది. దేశభక్తులెల్లరును ఈవిమర్శనగ్రంథమును గౌరవించి దీనిప్రాశస్త్యమును గ్రహింతురుగాక—

బెజవాడ.
9—6—36

దొగ్గల శేషాద్రిశాస్త్రి, బి.ఏ,బి. యల్.
వకీలు అండు ప్రసిడెంటు.
రామమోహన ఉచిత గ్రంథశాల.

రాములవారు ఈజిప్టు దేశపు రేమిసిస్ అనెడి గ్రంథమునందు నుదహరింపబడిన విషయములన్నియు కేవలము ప్రమాణరహితములు గాననిరాధారములని చెప్పుటకావంతయైనను సంశయంబు కాన్పింపదు. పాశ్చాత్యులలో కొందరిమతబోధకుల మెప్పువడయుటకై వ్రాయబడి నట్లుకన్పట్టుచున్నది. ఇట్టిహిందూ మతదూషణ గ్రంథముపై శ్రీమదని శానపాలై కడాంబి వెంకటశేషాచార్యకవీంద్రులు సప్రమాణపూర్వ

▼

క్తమైన ఖండనలు ఎల్లరకును తృప్తికరమైనవని నేను నొక్కి వక్కా-
ణించుచున్నాడను. బి. ఏ. గారి హిందూమతదూషణలు మన హిం
దూ దేశమున కనర్థదాయకమని వేరే చెప్పనక్కరలేదు.

(Sd.) K. NARASINGA RAO
Retired D. P. W.
Section Officer.
14—5—36

"శ్రీరాముడు ఐగుప్తు దేశపు (చక్రవర్తులు) ఫారోలలో నెల్ల అగ్రగణ్యుడు" Rama the Greatest Pharaoh of Egypt) అను హిందూ మత దూషణ గ్రంథమును, ఆంధ్ర దేశమున సద్బ్రాహ్మణ క్షత్రియ కుటుంబమున జన్మించి, పిదప అన్యమత స్వీకరమొనర్చి క్రైస్తవుడైన శ్రీయుత వల్లూరి వెంకటరత్నం బి. ఏ. గారు వృద్ధాప్యమున వ్రాసి ప్రచురపరచిరి, ఈగ్రంథమును వీరింత శ్రమపడి ఏల వ్రాసిరో తెలియకున్నది. సత్యమును వేయి మెలికలు త్రిప్పి శ్రీరాముని ఐగుప్తు ఫరోగనిర్ణయించుట కడు హాస్యాస్పదము ఇది పఠించి హిందూయువకులు భంగపడగలరు. ఇట్టి గ్రంథముల నర్థదాయకములని ఎంచి, బెజవాడవాస్తవ్యులగు శ్రీమాన్ కిడాంబి వెంకట శేషాచార్యులవారు పై గ్రంథమునకు ఖండనము వ్రాసియున్నారు. ఈ ఖండనము ప్రమాణ గ్రంథముల నాధారముజేసికొని, బహుశ్రమకోర్చి బహుయుక్తియుక్తముగ వ్రాసియున్నారు! నేను మూల గ్రంథమును ఖండన గ్రంథమును రెంటిని కడు శ్రద్ధతో పరిశీలించితిని. శ్రీ శేషాచార్యులవారి అపారపాండిత్యమును, విమర్శనాపటిమయును, ఈ గ్రంథమును పరిశీలించినవారికి విదితముకాగలవు. ఇట్లు అసందర్భ గ్రంథమును ఖండనమొనర్చిన, భారతభూమికి, హిందూ ధర్మములకు మహోపకారమొనర్చిన శ్రీ శేషాచార్యులవారు కడువందనీయులు.

ఇట్లు సుజన విధేయుడు,
మానికొండ కుటుంబరావు బి. ఎ. బి. ఇ. డి.,
21—5—1936.

చూపలేదు - తనకుతోచినటుల ఊహించి వ్రాసియున్నారు- ఆదికావ్యముగను ఉత్కృష్టగ్రంధముగను, గొప్పఇతిహాసముగను భరతవర్షీయు లెల్లరిచేత నేగాక పాశ్చాత్యులచేత కూడ ఎక్కువగ కొనియాడబడుచున్న రామాయణకధనుగూర్చి ఇంతనీచముగ వ్రాసిన వెంకటరత్నముగారిని ఏమనవలయునో తెలియకున్నది- రామాయణకాలము సుప్రసిద్ధ ఆర్యనాగరికత దక్షిణహిందూ దేశముపైనను సింహళముపైనను స్థిరముగ ప్రతిష్ఠింపబడిన కాలమని చరిత్రకారులు వ్రాయుచున్నారు- ఆర్యనాగరికతా ప్రతిష్ఠాపనమందు అనార్యులతో పోరుసలిపిలోబరుచుకొనవలసివచ్చినది- ఆర్య ధర్మమున కాదర్శమూర్తులు సీతారాములు వారియఖండత్యాగము వలనధర్మసంస్థాపన జరిగినది. మోటవారగు వానరులకు ఆర్యులకువిరోధులుగనుండిన రాక్షసులకు ఆర్యనాగరికతను ధర్మమును ప్రసాదించిరి- సుగ్రీవుడు విభీషణుడు ఆర్యనాగరికతను ధర్మమును స్వీకరించి సుపరిపాలనమును నెలకొల్పిరి-

ఆంధ్రదేశములోని సుప్రసిద్ధగ్రంధకర్తలగు శ్రీ కిళాంబి కేశవాచార్యులగారు వెంకటరత్నంగారి అపవిత్రవాతలను సహేతుకముగ ఖండించి సప్రమాణముగ విమర్శించిరి- అవి కేవలము అసూయవలన కల్పింపబడినవని ఋజువుచేసి ఆంధ్రలోకమునకు మహోపకారము గావించియున్నారు. వీరురచియించిన గ్రంధమంతయు సంస్తవనీయముగనున్నది-ప్రతిఆంధ్రుడును చదివితీరతగినవలి-

బెజవాడ.
౧౮-౬-౩౮

అయ్యదేవర కాళేశ్వరరావు.
విజ్ఞాన చంద్రికామండలిసభ్యుడు- (అనివున్నది.)



శ్రీరస్తు
శుభమస్తు
అవిఘ్నమస్తు

"రాములవారీజిప్టు దేశపు ఫెరో"

యనెడి యభిప్రాయ విమర్శనము

1. పై యభిప్రాయవ్యాసముల యొక్క ముఖ్యవిషయముల నీ క్రింద సంగ్రహముగ చూపబడె. ఎట్లన రాములవారీజిప్టు దేశపు ఫెరో యైన, రెండవ "రేమిసెస్" అను నాతడు గాని, భారతదేశపు రాజు కాడనియు, భారతదేశీయుడగు వాల్మీకి రామాయణమున చెప్పబడిన విషయమంతయు కేవలం కల్పనాకథ యనియు, రేమిసెస్ న్యూబియావారితో చేసిన యుద్ధమును గూర్చి యీ దేశస్థు లెవరివలననో విని అది హిందూదేశము యొక్క యుత్తరభాగమున జరిగినట్లును, అది రాములవారిని గురించిన కథ యైనట్లును, రాములవా రయోధ్యలో పుట్టినట్లును కల్పన చేసి మొదట యుత్తరహిందూస్థాన దేశమునకు చెందినట్లు సంగ్రహముగా వ్రాసి తరువాత "రేమిసెస్" సిరియా వారితో చేసిన యుద్ధమును గురించిన్ని అందు [illegible] శత్రువులగురించిన్ని, ఈజిప్టు దేశస్థుడను [illegible] దేశపువారితో చెప్పగా విని, దానిని దేశపు కథ యొక్క [illegible] సిరియాలోని "మిటన్నీ" రాజైన "[illegible]" [illegible], "న్యూబియా" కిష్కింధ యనియు, [illegible] యనియు, "హిట్టైట్" రాజై [illegible] దనియు, దక్షిణ ఈజిప్టులోని "న్యూబియా" యందలి దేశాలను [illegible] ముతో "రేమిసెస్" యొక్క విగ్రహములు రెం[illegible] చోటను మరి రెండింటొకచోటను చెక్కబడియున్న వాటిలో మొదటి రెండును

రామలక్ష్మణు లనియు, మరియొక రెండును భరతశత్రుఘ్ను లనియు, భారత కథయందలి యుగమునందలి గుణములను, ధర్మరాజు, భీమ, నకుల సహదేవు లని కల్పన చేసినట్లే, "రేమిసెస్"యొక్క శక్తిసామర్థ్యాదులను, లక్ష్మణ, భరత, శత్రుఘ్ను లనియు, వారు రాములవారి సోదరు లనియు కల్పన చేసి, "రెండవ రేమిసెస్సు" భార్య యైన "నిఫర్ టేరీ" రాణిని రాములవారిభార్యయగు "సీత"యనియు, "అగస్టస్,సీజరు"ను అతనిభార్యయగు "లివియా"ను అగస్త్యమహర్షియు, అతని భార్యా "లోపాముద్ర" యనెడి పాత్రముల కల్పనజేసి మొదట ఉత్తర హిందూదేశకథ సంక్షేపముగా వ్రాసిన గ్రంథమును క్రమ క్రమముగా పెంచి వృద్ధిచేసి క్రీస్తు వెనుక 700 సంవత్సరముల కెవరో యొక సామన్యపండితుడు వారిని రామరావణా యుద్ధముగ దక్షిణ హిందూదేశమునకు గూడా వ్యాపింపజేసి వాల్మీకిరామాయణ మనెడి యొక యబద్ధపు [illegible] గ్రంథమును సృష్టించె ననియు, యీ యబద్ధపు వాల్మీకికి భూగోళవిషయము గాని, చరిత్రావిషయము గాని తెలియ దనియు, ఊర్ధ్వ [illegible] స్త్రీల గోప్యాంగ మనియు మొదలగు పలు విధాంగముల [illegible] గారు తమ వ్యాసముల వివరించిరి. అందలి ముఖ్య విషయంబులను మాత్రము యథాశక్తిని పై విధంబున క్లుప్తీకరించితి.

(2) ఇందలి విమర్శాంశములు మూడు ముఖ్య విషయంబులు :—

(a) ప్రస్తుత వాల్మీకిరామాయణము మొదట క్లుప్తముగా వ్రాయబడి క్రమ క్రమముగా పెంచి వృద్ధిచేయబడిన యబద్ధపు కథయా ? లేక మొదట నత్యంత విపులముగ వాల్మీకిమహర్షిచే వ్రాయబడిన నిజమైనకథయై యదు సాక్ష్యాది మిప్పు డున్న రామాయణముగా [illegible] చే [illegible] బడెనా ? ప్రమాణము లేమి ?

(b) ప్రస్తుత మున్న వాల్మీకిరామాయణము క్రీ॥ వె॥ 700 సంవత్సరముల తర్వాత యొక సామన్యునిచే కల్పింపబడిన యబద్ధపుకథయా? లేక [illegible] యనేక వేలసంవత్సరముల క్రిందనే వ్రాయబడిన సత్యమైనకథయేనా ? ప్రమాణము లేమి ?

(c) విమర్శకుడు వ్రాసిన పైవిషయములయొక్కయు యింక

వారు వ్రాసిన యితర విషయములన్నియు సత్యాసత్యములు లేనివై యుండునా? వారిట్లేల వ్రాసియుందురు ?

—* విమర్శనము *—

(a) మొదటివిషయవిమర్శనము:— ఈజిప్టు ఫెరోలైన రేమిసెస్ కథ నీ దేశస్థు లెవరివలననో విని యీ భరతహిందూదేశమున జరిగినట్లును రాములవారికథ యైనట్లును కల్పనచేసి మొదట స్వప్నముగా వ్రాయబడి దానిని తరువాత జరిగిన రేమిసెస్ కథను మార్చి కొంత యీజిప్టుదేశస్థుడైన నారదుని వలన విని యీ దక్షిణహిందూదేశమునకు చెందిన రామరావణకథయైన యొక వైష్ణవుడు సృష్టించె నని బి-హ్యోగారు వ్రాసిరి. కాని పై విషయములు కేవలము యూహాపై వ్రాసినట్లు కాన్పించుచున్నది. గాని నారదు డీజిప్టుదేశస్థుడైనందులకును రామాయణము నొక వైష్ణవుడు వ్రాసినందులకును, యీ మొదలగు విషయములకు యే పూర్వగ్రంథములో నాధారము చెప్పి యుండలేదు. భారతదేశమునందలి యీ సనాతన హిందువులచేత నత్యంత గౌరవముగా పూజింపబడుచున్న శ్రీమద్రామాయణము నొక వైష్ణవుడే సృష్టించియుండినచో నది వైష్ణవులే తమకొరకు వ్రాసికొనినదై యుండునే గాని యనాదిసుస్థిరమై యుండనేరదు. బ్లాక్ గాశవి యెవరో యతనివేరేమో యెచ్చటనుండువాడో, కొంచెమైనను నెరింగిప జాలక చెప్పిన విషయము నూహాపై చెప్పిన కల్పనయే గాని సత్యమై యుండజాలదు. ఇప్పుడున్న వాల్మీకిరామాయణము నొక వైష్ణవుడే కల్పించి వ్రాయబడిన యబద్ధపుగ్రంథమే యైనచో హెచ్. హెచ్.-విల్సన్ గారు వ్రాసిన "హిందూమతములు" అను గ్రంథానుసారము 20 విధముల వైష్ణవమతములును, 9 విధముల శైవమతములును, (4) విధముల శాక్తేయమతములును, 22 విధముల గాణపత్యాదిమతములును నున్నవి గదా? ఆ యా మతములందలి వారెవరైనను యీ యబద్ధపు వైష్ణవగ్రంథమును ఆ నాడే ఖండించి దాని నామరూపములు భూమియందు లేకుండా చేసియుందురు గాని యిప్పటికిని బి. హ్యో గారి కాలము వరకు నుండనిచ్చుటయు, వైష్ణవమతద్వేషులుకూడా ఆ వైష్ణవగ్రంథమును పూజించి నిత్యపారాయణాదులు చేయుచుండు నమ్మ

సర్గములు కావనియు తెలియుచున్నవి.

(4) రామాయణము వాల్మీకిమహర్షిచే మొదట నత్యంత విపులముగ వ్రాయబడి కలియుగమందలి జనసౌకర్యార్థ మిప్పుడున్న రామాయణముగ ఆయనచే సంక్షిప్తీకరింపబడిన సత్యమైన కథయే అందులకు క్రింది పురాతనగ్రంథప్రమాణములు చూడనగు.

(5) బృహన్నారదీయమను గ్రంథము నందు 92 వ అధ్యాయమున:— శ్లో॥ చతుర్వర్గస్య బీజస్యశతకోటి ప్రవిస్తరం, తాలేన గ్రహణం దృష్ట్వా పురాణస్య మహాత్మనః॥...చతుర్లక్ష ప్రమాణేన ద్వాపరేద్వాపరేసదా, తదష్టాదశ ధాకృత్వా భూలోకేస్మిన్ ప్రకాశ్యతే॥ అనగా మొదట వాల్మీకిమహర్షి నూరుకోట్ల శ్లోకములను, నాలుగు వర్గములును గల యొక విపులమగు రామాయణమును రచియించి కాలక్రమమున దాని నందరును గ్రహింపలేకుండుటను చూచి ద్వాపరయుగమున దానిని నాలుగులక్షల గ్రంథముగను కలియుగమున 18 వేల శ్లోకములు గల గ్రంథముగను సంక్షిప్తీకరించి నట్లున్నది.

(6) ఆనందరామాయణము మనోహరకాండ 8 వ సర్గ:— శ్లో॥ వాల్మీకినాకృతం యచ్చశతకోటి ప్రవిస్తరం। సర్వేషామాదిభూతంచ మహామంగళదాయకమ్॥ అనగా వాల్మీకిమహర్షి మొదట నూరుకోట్ల శ్లోకములు గలదిగా వ్రాసిన రామాయణము, తరువాత వ్రాయబడిన రామాయణములకు మొదటి దనియు, విశేష శుభము నిచ్చున దనియు నున్నది.

(7) ఆనందరామాయణము మనోహరకాండ 79 వ సర్గ:— శ్లో॥ కోటీనాంచశతశ్లోకమానంగ్రం యువివక్షుణా॥ అనియు

(8) బ్రహ్మాండపురాణము 14 వ అధ్యాయమున:— శ్లో॥ శతకోటీసు విస్తీర్ణమే తద్రామాయణం మహత్॥...... అనియు

(9) తత్వసంగ్రహ రామాయణమున:— శ్లో॥ చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరమ్॥.... అనియు.

(10) వాయుపురాణము మాఘమాహాత్మ్యము 20వ అధ్యాయము:— శ్లో॥ శ్రీరామచరితంపుణ్యం శతకోటిప్రవిస్తరమ్। సాకంచ

దీర్ఘ తపసా తు శ్రావసు హూహూతిః..... అనియు, నింక నిట్టి యనేక ప్రసిద్ధపురాతనగ్రంథప్రమాణముల వలన శ్రీమద్రామాయణమును వాల్మీకిమహర్షియే మొదటి నూరుకోట్ల శ్లోకములు గల గొప్ప విపుల గ్రంథముగను రచియించి, కలియుగమునందలి జనుల సౌకర్యార్థ మిప్పు డున్న రామాయణమును వాల్మీకిమహర్షియే సంక్షేపించిన నిజమైన గ్రంథ మని స్పష్టమగుచున్నది గాన మొదట సంక్షేపముగా వ్రాయబడిన గ్రంథము నొకకవి క్షేమేంద్రుడు పెంచి వృద్ధిచేసిన కల్పనా గ్రంథ మని బి.వ్యేగారు వ్రాసిన యూహా యొంటిమాత్రము నిజము గూడని యసత్యవాద మని పై ప్రమాణములు పూర్తిగా ఋజువు చేయుచున్నవి.

(11) రెండవవిషయవిమర్శనము. ఇప్పు డున్న వాల్మీకిరామా యణము క్రీ॥ శ॥ 700 సం॥ వెనుక సృష్టింపబడినట్లు బి.వ్యేగారు వ్రాసిరేగాని అట్లు వ్రాయబడినందుకు పూర్వగ్రంథప్రమాణము లెంతమాత్రమును కాన్పించియుండలేదు. ఇందువలన యీ సంగతి కేవల మూహాపై కల్పనచేసి వ్రాసినట్లు క్రిందిపురాతనప్రసిద్ధగ్రంథ ప్రమాణములు ఋజువుచేయుచున్నవి. ఆ ప్రసిద్ధగ్రంథప్రమాణము లెవ్వి యన—

(1) అష్టాదశమహాపురాణములలో రామాయణకథ యున్నం దులకు ప్రమాణము:— శ్లో॥ పురాణం వైష్ణవం, మాత్స్యం, కౌర్మ్యం, భాగవతంతథా। నారదం, గారుడం, స్కాందం, మార్కండే యమథాష్టమం। బ్రహ్మ, బ్రహ్మాండ, లైంగాని, బ్రహ్మవైవర్త మేవచ। భవిష్యోత్తర మాగ్నేయం పాద్మం వామన మేవచ। వారా హం చైవవాయవ్యం హ్యష్టాదశవిభాగశః। మహాపురాణాన్యేతాని రామాయణ భవానిహి॥ అష్టాదశమహాపురాణములలో రామాయణ కథ యున్నందులకు పై శ్లోకము ఋజువుచేయుచున్నది. అనుమాన మున్నవార లాయా గ్రంథములలో చూడవచ్చును. అష్టాదశపురాణ కర్త యెవరో? ఆయన యే కాలపువాడో యీ క్రింద నుదహరింప బడెను.

(13) శ్లో॥ శ్రీరామచరితం పూర్వం వ్యాసశ్చమునిరాట్స్వ

యం । అష్టాదశపురాణానికృత వ్యాస్యాగ్రీదాం వర॥

ఋషి శ్రేష్ఠుఁడగు వ్యాసమహర్షియే యష్టాదశపురాణములను స్వయముగా రచించినట్లు విశదపఱుచుచున్నది.

(14) ఈ వ్యాసమహర్షి కురుపాంచాలరాజుల వంశములకు పూర్వముండినవాఁడనియు భారతాదులందును చెప్పఁబడియున్నందునను, ద్వాపరయుగమువాఁడగు వేదవ్యాసుఁడు క్రీస్తుకు పూర్వుఁడేగాని తరువాతివాఁడు కాఁడు. కావున రామాయణకథ క్రీస్తుకు పూర్వము వ్రాయఁబడినదే గాని క్రీ॥ వె॥ 700 సం॥ తరువాత వ్రాయఁబడినది కాదని ఋజువగుచున్నది.

(15) రామాయణములు యింక ననేకమంది పూర్వఋషులును, రామభక్తశిఖామణులు వ్రాసిన యనేక రామాయణములున్నందులకు ప్రమాణములు:— ఎట్లన. రా॥ 8 స॥

శ్లో॥ వాల్మీకిసంకృతం యచ్చ శతకోటి ప్రవిస్తరం, తత్సర్వే షాం విభూతం మహారామాయణం । రామాయణా దేవనానా ఖ్యాంతి రామాయణానిహి, శేషఘ్నం చరితం కింపు శత్రున్నాస్య ప్రథమం స్మృతం । తథాచ రామాయణం, తథాస్త్యుత్కృతం తథాస్మృతం । వాయుపత్రికృతం చాపి, నారదోక్తం తథైవ చ । రఘు రామాయణం చైవ, కృష్ణద్వైపాయనం తథా । అగస్త్యోక్తం మహాశ్రేష్ఠం, సారరామాయణం తథా । దేవరామాయణం చాపి వృత్త రామాయణం పునః । బ్రహ్మరామాయణం ర...ఖ్యం । భారద్వాజం తథైవ చ । శివరామాయణం చైకం ప్రోచ్యతే । ధరిత్ర్యాచ జైమినేః । ఆత్మధర్మం శ్వేతకేతు, ఋషయః శృణ్వంతు యోగవ । వి...తో, పులస్త్య, దేవ్యాశ్చ, గుహ్యాకం, మంగళం తథా । గాధిజంచ, సుతీక్ష్ణంచ, సుగ్రీవంచ, విభీషణం । తథాచానంద రామాయణమేతం మంగళకారకం । ఏవంసహస్రశ్చసంతి, శ్రీరామచరితానిహి। అని పైన చెప్పఁబడియుండియు పూర్వకాలమునందే వ్రాయఁబడినట్టి యనేక రామాయణములలో యోగవాసిష్ఠము, అధ్యాత్మరామాయణము, బృహన్నారదీయము, ఆనంద రామాయణము మొదలగు కొన్ని ముద్రింపఁబడిన గ్రంథములే దొరకుచున్నవి. కొన్ని తాళపత్రములపై వ్రాయఁబడిన యముద్రిత గ్రంథ

ములు కాన్పించుచున్నవి. అందు, [1]భారద్వాజ రామాయణ, [2]బోధాయన రామాయణ, [3]హనుమద్రామాయణాదులను [illegible], కొన్ని శ్లోకముల నీయడుగ గ్రింద యుదాహరణకై చూపబడెను. మరికొన్ని గ్రంథములు క్రైస్తవమత బోధకుల వల్ల తగులబెట్టబడినట్లు ఒక

(1) భారద్వాజ రామాయణము నందు:— శ్లో॥ రామాదిజన్మ [illegible] ॥ రాముని [illegible] దశరథుడు చేసిన గోదానాదు లిందు కాన్పించు.

శ్లో॥ [illegible]

(2) బోధాయన రామాయణమునందు — శ్లో॥ [illegible] క్రింద హనుమద్రామాయణ శ్లోకము [illegible].

(3) హనుమద్రామాయణమునందు — శ్లో॥ [illegible]

శ్లో॥ [illegible]

(4) Hindu Origin of Christian Ideas Chapter III by M. Jacolliott "Bible in India." "Every manuscript, every Sanscrit work that falls into their (Christian missionaries) hands is immediately condemned and consigned to flames. Needless to say that the choice of these gentlemen always falls from preference upon those of highest antiquity and whose authenticity may appear incontestable — — — — This destructive

క్రైస్తవగ్రంథము వలననే కాన్పించుచున్నది. దానినికూడా అడుగు గీతక్రింద చూడుడు. అట్లే కొన్ని మహమ్మదీయులు, కొన్నిబౌద్ధులు నశింపజేసిరి. ఐనప్పటికి మనపూర్వులు ముద్రణము రాక మునుపటి నుండి కొన్నిగ్రంథములను తాళపత్రములపై వ్రాసి జాగ్రతచేసిరి. అట్టితాళపత్రగ్రంథము లిప్పటికి ననేకకోట్లు మనదేశమున కాన్పించుచున్నవి.

పైనుదహరించిన రామాయణకర్తలలో, వసిష్ఠమహర్షి, నారద మహర్షి, అగస్త్యమహర్షి, భరద్వాజమహర్షి, మొదలగు మహర్షులును, హనుమ, సుగ్రీవ, విభీషణాదులగు రాములువారి సహచరులును రామాయణకథ స్వానుభవముచేత తెలిసి వ్రాసినవారును, క్రీస్తుకు పూర్వ మనేక శతసంవత్సరములక్రింద నుండినవారగుటచే, రామాయణకథ క్రీ॥ పూ॥ 700 సంవత్సరము లప్పుడు వ్రాయబడెనను వాద మెంతమాత్రమును విశ్వసింపతగినది కాదనిఋజువుచేయుచున్నది. ఇంతేకాక రామకథ, భారతదేశమునకు చెందిన నిజమైన కథయే యని వేనోళ్ళచాటి చెప్పుచున్నది. హనుమద్విభీషణాది రామాయణముల నెవరో వ్రాసి వారి పేర్లు పెట్టియుందు రని యవ్యక్తు లెవరైన నందురేమో. ఒకరు కష్టించి గ్రంథములరచియించి, మరియొకరు వ్రాసిరనుట మూర్ఖులు చేయుదురుగాని విద్వాంసులుచేయుపని కాదు. హనుమంతుడు తాను రచియించిన రామాయణమును రాతిపలకపై చెక్కించెననియు, ఆ పలకయొక్క చిన్నముక్క యొకటియొక పల్లెవాని కొకచో దొరకగా భోజరాజునకు తెలిసి దాని తెప్పించి దాని యందు కనుబడిన యొకశ్లోకపాదభాగమైన "అయిఖలువిషమః పురాకృతానాం భవతిహిజంతుషు కర్మణాంవిపాకః" అను దాని భోజరాజ సభాపండితులు, తలావొక విధముగా పూర్తి చేసిన వాటిలోని కాళిదాసు పూరించిన "శివశిరసిశిరాంసి." యను శ్లోకము నంగీకరించిరి. కాబట్టి ఆ యా రామాయణములు వారివారు వ్రాసినవేగాని మనుష్యులు వ్రాసినవి కావు.

---

mania — — — — — — for two centuries has this stupid and barbarous destruction continued— — — —

(16) రామాయణకథ క్రీ॥ పూ॥ అనేక శతసంవత్సరముల క్రిందట వ్రాయబడినదని ద్రావిడ ప్రబంధములనుండి యనేక పురాతన ప్రమాణములు కాన్పించుచున్నవి. అందు కొన్నిటిమాత్రమిక్రింద చూపబడును.

(a) క్రీ॥ పూ॥ 4938 సంవత్సరముల క్రిందట వ్రాయబడిన "తిరుప్పావు" అనెడి ద్రావిడపద్యప్రబంధమున నొకచో, నిద్రమత్తులోనుండిన యొకరిని మరియొకరు మేల్కొనుచున్నయర్థమున "యమునినోటిలోబడిన కుంభకర్ణుడునీకుఓడిపోయి నిద్రనిచ్చిపోయెనా?" అనియు

(b) "చూడదగిన లంకాధిపతిని కోపముచే సంహరించిన (శ్రీరామమూర్తిని) మనస్సున కిష్టమైనవిధమున స్తోత్రగానము చేయుచున్నను నీవు నోరు తెరువవా?" అనియు (c) క్రీ.పూ॥ 5020 సం॥ నాటి ద్రావిడ వేదమునః—కపినాయకులందరు లంకాపట్టణమునంతయు నగ్నికాహారముగానిచ్చి శ్రీరాముల శ్రీపాదములనాశ్రయించి దానిని పొందితివా?" అనియు ఇట్టివింక నెన్నియోయున్నవి నీత క్రింద చూడుడు.

(a) కూత్తత్తిన్ వాయ్ వీழ్ందు కుమ్బకరుణనుమ్, తోత్తుమ్ ఉనక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో (10 పాశురం)

(b) సినత్తినాల్ తెన్నిలంగైక్కోమానై చ్చెత్త మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీ వాయ్ తిఱవాయ్॥

(c) తీయుమ్ ఇత్తెన్నిలంగై యూట్టినాన్ తాళ్ సేర్న్ద యూరా ఇత్తెన్ ఇత్తె ...
(పెద మదిది 14 తిరువా 3 పాశు)

ఇంక నిట్టి ప్రమాణము తిద్రావిడ వేదమున 2 వది 44 తిరు 8-1-10 పాశురం 2 వది 7 తిరు 10 పా మరియు ననేక స్థలముల కాన్పించును.

పై (a) (b) లున్న గ్రంథకర్త కలియుగం 98 సం॥నళ నామ సం॥ కర్కాటక మాసం జననం.

(c) ద్రావిడ వేదకర్త—కలియుగం 44 దిన ప్రమాది సం॥ వైశాఖ శుద్ధపూర్ణ జననం.

గ్రంథరచన కలియుగం 16 సం॥ ఇప్పుడు కలియుగం 5087

పై యిద్దరి జననకాలాదులు, వడగల, తెంగల గురుపరంపరాప్రభావ, ఆచార్య సూక్తి ముక్తావళి, దివ్యసూరి చరిత్రాదులచూడుడు.

(16) క్రీ॥ పూ॥ బహుకాలము క్రిందట ద్రావిడ దేశమునందు జగత్ప్రసిద్ధినొందిన "కంబర్" అనెడి ద్రావిడకవి సార్వభౌముడు "కంబరామాయణ"మనెడి యుద్గ్రంథ ద్రావిడ పద్యకావ్యమును రచించె. ఆ గ్రంథము ముద్రణము చేయబడి ద్రావిడ దేశమునందలి, పట్టణములందును, పల్లెలందును హిందూమత స్త్రీ పురుషాదులందరును చదువుచుండుటయేగాక, ద్రావిడ దేశపు క్రైస్తవులును, నొక తెగ మహమ్మదీయులును కూడా నత్యంత గౌరవముగ, చదువుచుందురు-ఒక వృద్ధ తంజావూరు జిల్లానుండి బెజవాడకు వచ్చి, నాయొద్ద తెనుగు చదువుకున్న, పాణారుకులస్థుడును క్రైస్తవమతబోధకుడైన బి. యే. పలుమారు కంబరామాయణమునుండి ద్రావిడపద్యముల చదువుచు, రాములవారి యొక్కయు, సీతయొక్కయు నిరుపమాన సద్గుణ సంపత్తిని బహువిధముల కొనియాడుచు, ప్రతిమతస్థులును, మతభేదములను పాటించక, వారి సత్ప్రవర్తననుకరించినచో నిహపర సాధనయనియు, భారత దేశమున కత్యంతకీర్తి తెచ్చిన హిందూ దేశ రాజవంశస్థులనియు, కంబరామాయణము చదువతగిన యుత్తమ గ్రంథమనియు తరుచుగా కొనియాడుచుండెడివారు- ద్రావిడ దేశస్థుడైన యొక మహమ్మదీయ విద్యార్థి బెజవాడ మిషన్ హైస్కూలులో నాయొద్ద చదువుకొనుచు, రామాయణ కథను చక్కగా చెప్పుచు, తనతోడి హిందూ బాలుర నానందపరచుచు, తమ దేశములో నొక తెగ మహమ్మదీయులలో స్త్రీ పురుషాదులు ప్రతినిత్యమును కంబరామాయణమును చదువని వారుండరనియు, విశేషగౌరవముతో చెప్పుచుండేవాడు! ఇట్టి ప్రసిద్ధ ద్రావిడగ్రంథమును రచియించిన కంబకవీశ్వరుడు క్రీస్తుకు పూర్వము బహుకాలము క్రింద రామాయణమును వ్రాసియుండుటచే, రామాయణ కథ క్రీ॥ పై॥ 700 సంవత్సరములకు వ్రాయబడెననువాదము, నిరాధారమును, నెంతమాత్రమును నమ్మతగనిదని, పై ద్రావిడగ్రంథప్రమాణములు ఋజువుచేయుచున్నవి-

(17) రాములవారు భారత దేశ రాజులగు రఘుకులము వారి వంశములకును రామాయణ మీ దేశ చరిత్రమైనందులకును శ్రుతిస్మృత్యాది ప్రమాణములు.

(a) రామతాపన్యుపనిషత్తునుండి ప్రమాణము:—
"చిన్మయేఽస్మిన్ మహావిష్ణౌ జాతే దశరథే హరౌ । రఘోః కులేఽఖిలం రాతి రాజతే యో మహీస్థితః" ఇందువలన రఘుకులమున దశరథునకు రాములవారుద్భవించినట్లు స్పష్టము- మొదటి సిటీ కొడుకనుట ఘోరాబద్ధమును రామద్రోహమును.

(b) మరియొక శ్రుతి ప్రమాణము:— "రాక్షసా యేన మరణం యాంతి స్వోద్రేకతోఽథవా । రామనామ భువి ఖ్యాతమభిరామేణ వా పునః॥ ఇందుచే, రాక్షసులు రాములవారిచే మరణమును రాములవారికి లోకమున విఖ్యాతి కలుగుటయు విదితమగుచున్నది.

(c) మనువు:— "సర్వజ్ఞ శాంతమనాః సత్యసంధో జితేంద్రియః ధర్మజ్ఞోనయసారజ్ఞో రాజాదశరథోజయీ" ఇందువలన రాములవారి తండ్రియైనట్టియు, సద్గుణసంపత్తి కలిగినట్టియు దశరథ మహారాజు భారతదేశపురాజే కాని, బి. యేగారు కేవలమూహాస్పై సిరియాలోని "మిటన్నికి" రాజైన "దుశ్రట్టు"ను దశరథమహారాజుగా కల్పన చేసినారను మాటనమ్మతగినది కాదని ఋజువగుచున్నది- మనువు క్రీ॥ పూ॥ వాడుగాన, రాములవారుగాని, దశరథుడుగాని, క్రీ॥ వె॥ 700 సం॥ ను కల్పన చేయబడినట్లు చెప్పుట యసత్యమేగాని సత్యమెంతమాత్రమును కాదని స్పష్టమగుచున్నది.

(d) మరియొక ప్రమాణము:— శ్లో॥ ఇందీవరదళశ్యామాకారం కరిక నిర్ధేక్షణం । ధృతకోదండతూణీరం రామ ఏవ గతిర్మమ॥ సుందర పురుషుండును, పద్మముల వంటికన్నులుగలవాడును, ధనుర్బాణ ధారియునగు రాముడే నాగతి యనుటచే! రాములవారి ఈజిప్టుదేశపు ఫెరోకాదనియు, భారతదేశయోధుడును, దుర్బలుడు కాదనియు పూర్వభారతీయుల నమ్మకము.

(18) శ్రీరామకథ, మిగుల పూర్వపుదైన ఋగ్వేదములోనుండి కూడా ప్రమాణము కాన్పించుట పూర్వము బహుళముగా వ్యాపించినదనియు, మిక్కిలి ప్రాముఖ్యమైనదనియు. ప్రసిద్ధపాశ్చాత్యపండితుల యొక్కయు, ప్రసిద్ధ హిందూ పండితుల యొక్కయు, కొన్ని యభిప్రాయముల ముందిక్రింద కాన్పించెద-

(a) మాక్సుముల్లరుగారు:— ఋగ్వేదము క్రీ॥ పూ॥ 1200 సం॥ క్రిందిదనియు, లోకచరిత్రమును, హిందూదేశచరిత్రమును తెల్పువ నియు-

(b) కోల్‌బ్రూకుగారు:— వేదకాలపు పంచాంగము క్రీ॥ పూ॥ 14 వ శతాబ్దము నాటిదనియు, మొదట వేదకీర్తనలంతకు వేయి సంవత్సరములకు పూర్వపువనియు-

(c) ఋగ్వేదము నాంగ్లభాషలోనికి తర్జుమాచేసిన, గ్రిఫిత్తు గారు:— ఋగ్వేదము నాలుగు వేదములలో బహుపురాతనమైనదిన్ని అత్యంత ముఖ్యమైనదిన్ని, ఆర్యులచే చెప్పబడిన మొదటి గ్రంథమనియు

(d) సర్- విలియమ్, జోన్సుగారు:— ఋగ్వేదము, క్రీ॥ పూ॥ 2000 సం॥ పూర్వపుదని.

(e) ప్రొఫెసర్- వెబర్ గారు:— ఋగ్వేదసంహితము యొక్క పురాతన భాగములను బట్టి, హిందూజాతివారు, హిందూదేశపు వాయువ్యభాగమందును, పంజాబు దేశములందు నివసించి నట్లును, ఆ రిలోని యంతరకాలమునందు దక్షిణమునకు వ్యాపించిన తరువాతి భారత రామాయణ యుద్ధములు జరిగినట్లనని-

(f) డాక్టరు- ఎల్- ఏ. వాడెల్ గారు:— క్రీ॥ పూ॥ 2780 సం॥ న, నాగరికపురాతన నార్యులనుండి, ఈజిప్టుదేశమునకు వ్యాపించెనుగాని, అది ఈజిప్టునుండి మొదట్లో లుద్భవించలేదనియు, లంకాద్వీప సింహళశాస్త్రములలో నొక స్థానమును హిందువులు క్రీ॥ పూ॥ 680 సం॥ న, స్థాపించిరనియు, సంతే మరికొన్ని వాంశములును, చరిత్ర యొక్క నిర్ణయాధారములనుబెనట్లు, గట్టిగా నొక్క "ఈజిప్టుదేశపునాగరికత" యను గ్రంథమునందును.

(g) జి- ఎమ్- గ్రాంటు. డి. డి- ఎల్- ఎల్ డిగారు:— ఋగ్వేద కాలము క్రీ॥ పూ॥ 1500-1000 సనియు- ఇట్లేమంకొందరు కేవలయూరోపు వారు వ్రాసినరీతిగాని తెలిసపురాతన గ్రంథకృత్యాటములుగాని, భూగోళశాస్త్ర పరిశ్రమచేసి చెప్పినకాలపరిమితిగా కనుపడుటలేదు.

(h) లోకమాన్య బాలగంగాధర తిలక్ గారు:— వీరు సంస్కృ

తమునందును వేదశాస్త్రములయందును, ముఖ్యముగా ఖగోళ శాస్త్ర
మునందును విశేషపరిశ్రమ చేసి, మాక్సుమిల్లరుగారి విశేషగౌరవము
నకు పాత్రులగుటయేగాక, నక్షత్రశాస్త్ర పరిశ్రమ చేసిన ప్రొఫెసర్,
బెంట్లీగారును కొన్నివిషయములలో వీరితో సేకీభవించిరి. ఈ తిలక్
గారు ఖగోళశాస్త్రపరిశ్రమచేసి "ఆర్యుల ఉత్తరధ్రువనివాసము"
"వేదకాలనిర్ణయము" అను రెండు సచిత్ర ఖగోళపరములతోకూడ
ప్రచురించియున్నారు వీరు సప్రమాణములచూపి చెప్పిన కొన్ని కొద్ది
విషయములు మాత్రమిక్రింద కాన్పింపబడును. అవెవ్వియన:—
గ్రీకులు, పారశీకులు, ఆర్యులు క్రీ॥ పూ॥ 6000—4000 సంవత్సర
ములనాటి పునర్వసు యుగమునఁ గలిసియుండిరనియు క్రీ॥ పూ॥ 4000
2500 సం॥ వరకుండిన మృగశీర్షాయుగమునవారు చీలిపోయిరనియు,
అప్పటి, తత్పూర్వయుగపు పంచాంగములను హిందూఆర్యులు మాత్ర
ము తమ వాక్పటిమలందు భద్రపరచిరనియు, క్రీ॥ పూ॥ 2500—1400
వరకు మూడవదగు "కృత్తికాయుగ" మనియు, ఈ యుగము
నందే "తైత్తిరీయసంహిత" పెక్కు బ్రాహ్మణములు వెలుదేరిన
వనియు; ఈ యుగమునందే భారతీయులకు, చీనావారికి సంయోగము
కలుగుటయు, మన నక్షత్రశాస్త్ర పద్ధతిని, చీనావారు నేర్చుకొటయు
కలిగెననియు; మనసిద్ధాంతము, కేవలగణసాధ్యముల పైగాక, వేదము
లందుగాన్పించు కాలసూచికములగు ప్రమాణవాక్యముల పై ఆధార
పడియున్నందున "మాక్సుమిల్లరు మొదలగువారి శబ్దశాస్త్రజ్ఞుల
పద్ధతికంటె, నేయిమడుగులు బలవత్తరమైనదనుట కింతమాత్రము
సందేహము లేదనియు; ఇప్పటి ఖగోళశాస్త్రవేత్తలు యంత్రసహాయ
ముచే, బహుసూక్ష్మమైన "విషువత్" చలనము సంవత్సరమునకు
50 సెకండ్లని కనిపెట్టిరనియు, గ్రీకులు 36 సెకండ్లనిరనియు, పూర్వపు
హిందూశాస్త్రవేత్తలు దీనిగతి సంవత్సరమునకు 54 సెకండ్లని యంత్ర
సహాయము లేకనే యింతసరిగా యెట్లు కనిపెట్టగలిగిరోయని "ప్రొఫె
సర్, విట్నిగారాశ్చర్యపడెనియు చెప్పుచు, ఖగోళమునందలి గ్రహ
ముల సంచారమువలన వేదకాలమును నిర్ణయించుట యుక్తమనియు

భూమధ్యరేఖయు రాశిచక్రమును కలియుచోటు 'విషువత్' నక్షత్రములో 'విషువత్' వచ్చుచుండును.

వేదకాలమిప్పటికి 6000 సంవత్సరములకు తక్కువకాదనియు, క్రీ॥ పూ॥ 6200 సం॥ వరకు పోవునవియు, ఈరీతి పరిశోధనలు చేసిన కొలదిని వేదకాలము ముందుకు జరుగుచునే యుండుననియు, అందుచేతనే, వేదమనాదియని మనవారనుచున్నారనియు, మృగశిరానక్షత్ర చలనమునుబట్టి వేదకాలము క్రీ॥ పూ॥ 4000 సం॥ తక్కువ కాదనియు ఇది ప్రాశ్చాత్యపండితయభిప్రాయమునకు కొంతవరకు సరిపోవుచున్నందున ప్రస్తుతము తమనకు తచర్చ మృగశీర్షవద్ద నిలిపితిమనిరి.

రామాయణకథ ఋగ్వేదమునందున్నందులకు ఋగ్వేద ప్రమాణము.

ఇంతవరకు పైనచూపిన పాశ్చాత్య పండితాభిప్రాయమును బట్టియు తిలకుగారు శాస్త్రపద్ధతిచే చూపిన ప్రమాణమునుబట్టియు ఋగ్వేదకాలమున క్రీస్తుకు పూర్వమనేక శతసంవత్సరములక్రిందటి దేయని స్పష్టమైనది. అటుపై తిలకుగారు ఖగోళశాస్త్రపద్ధతిని సప్రమాణముగాను, సహేతుకముగాను ఋజువులుచూపి చెప్పిరికాబట్టి వారుచెప్పిన ఋగ్వేదకాలమే అన్నిటికంటె బలవత్తరమైన ప్రమాణమని నమ్మకతప్పదు. ఈ ప్రమాణముచే ఋగ్వేదకాలము క్రీ॥ పూ॥ 4000 సం॥ పూర్వమని స్పష్టమైనది. రామాయణకథ క్రీ॥ పూ॥ 4000 సం॥ పూర్వమే ఋగ్వేదమునందున్నందులకు యీక్రింది ఋగ్వేద శ్రుతిప్రమాణమున్ను, అందులకు నిరుక్తమునుండియు కాన్పింపబడు ప్రమాణమున్ను చూపుచు ప్రతివారున్ను, రామాయణకథ క్రీ॥ శ॥ 700 సంవత్సరములు తరువాత వ్రాయబడెననుటకు వాదము యుక్తియుక్తము కాదనియు, మొంతమాత్రమును నమ్మకూడదనియు, చెప్పకమానరు.

(19) ఋగ్వేదము-7వ-అష్టకం-5వ-అధ్యాయం-31వ-వర్గ-3వఋక్కు-

ఋగ్వేదశ్రుతిః—“భద్రోభద్రయా సచమాన అగాత్స్వసారం జారో అభ్యేతిపశ్చాత్। సుప్రకేతైర్ద్యుభిరగ్నిర్వితిష్ఠ న్రుశద్భిర్వర్ణై రభిరామ మస్థాత్”

(౩) ఇంకను నిరుక్తమునందు:— "భద్రో=రామభద్రో। భద్రయా= మంగళరూపయా సీతయా। సచమానః=సంపద్యమానః। అసమంతా ద్గాన్నాత్=పితుర్నిదేశా వశాదరణ్య-మగాత్-జారః= పరదారహర్తా రావణః-స్వసారం=మాతృవత్పూజ్యాం జగన్మాతరం సీతాం-పశ్చాత్-అభ్యేత్=అరణ్యాగమనానంతరం సమీపే ఆగతవాన్ అనంతరః=సేతుబంధనద్వారా రావణే హతే-సీతాయాంచాగ్నౌ ప్రతిష్టాయాం విశ్వాసార్థ। మగ్నిః తాంగృహీత్వా-రామం=రఘునాధం అభిముఖేనాస్తాత్=శుద్ధేత్యభినివేశితవాన్-

తతస్సుప్రకేతైః=సకలార్తిహారిభిః-ద్యుభిః=కాంతిభిః ఋషిభిః, కమనీయాభిర్వర్ణైః=ఆకారవిశేషైశ్చ వ-శిష్టః=విశేషేణస్థితవాన్ తస్యైషాపరా భవతి-తస్యోత్తరా భూయసే-నిర్వచనాయేతి=శుభవచనాయ"—అనగా శ్రీరామచంద్రులు తండ్రి యాజ్ఞచే, సీతతో అరణ్యావాసమునకేగగా, తల్లివంటి జగన్మాత యైన సీతను, పరభార్యాపహారియైన రావణుడపహరించినందున, సేతుబంధనముచేసి, శ్రీరాములు రావణుని సంహరించినమీదట- సీత యగ్ని ప్రవేశమై తన పాతివ్రత్యమును వెల్లడిచేసిన మీదట రాములవారామెను పరిగ్రహించి యెల్లర దుఃఖమునుబాపి, శరీరకాంతిచే తేజరిల్లి,ఋషుల జయజయధ్వానములతో విలసిల్లెనని రామాయణకథ యీ బహుపురాతనమైన ఋగ్వేదమునందు సంగ్రహముగా నుదహరింపబడియున్నది.

వేదాదిప్రమాణములచే రామాయణము సత్యమును
క్రీ॥ పూ॥ దని ఋజువులు.

పైనచూపబడి, పురాణాది ప్రమాణములవలనను, ద్రవిడ గ్రంథ ప్రమాణముల వలనను, శ్రుతి స్మృతి, ఋగ్వేదాది ప్రమాణములవలన రామాయణము క్రీ॥ శ॥ 70వ సం॥ వ్రాయబడెననువాదము సర్వా

బద్ధమును, నమ్మకూడనిదనియు, అది క్రీ॥ పూ॥ అనేక శతసం॥ కు పూర్వమే వ్రాయబడిన సత్యమైనచరిత్రయే యనియు, ఈజిప్టుదేశపు రేమిసిస్ కథనీదేస్థుటువిని, దానిని రామాయణ కథగా యీ దేశము నకు చెందినట్లు కల్పించిరని వ్రాసిన వ్రాతలు శుద్ధాబద్ధమనియు, వాల్మీకి మహర్షియే వ్రాసిన సత్యమైన గ్రంథమని, బహువిధప్రమాణములు చూపి ఋజువుచేయబడెను.

(20) ఇంతవరకు మొదటిరెండు విషయములు విమర్శింప బడె ఇక బి. వ్యెగారు చెప్పినమరికొన్ని విషయముల సత్యాసత్యములే మైయుండునసెడి మూడవ విషయమే ఇప్పుడు విమర్శింపబడును

అందొకటేమన:—

(a) మనువునుండి దశరథుని వరకు నయోధ్యలో రాజ్యము చేసిన రాజులు 34 నియు, అందిద్దరి రాజ్యకాలము కలిపి దామాషాయిగా వచ్చిన కాలపరిమితిని 34 చేగుణించి, 15 లక్షల పైచిలుకువరకు సంవత్సరములు మొత్తం వచ్చెననియు, అయోధ్య అన్నిసంవత్సరముల క్రిందకట్టబడినట్లు చూపి. అందుచే రాములవారు హిందూ దేశపు రాజని యెవరునమ్మరనియు, మొదలగు సంగతుల బి. వ్యెగారు వ్రాసిరి.

పైవిషయము నందలి యసందర్భమేమన:—రామాయణము నందలి 70 వ సర్గలో సీతావివాహకాలమున, వసిష్ఠమహర్షి యిక్ష్వాకు వంశము నందుపుట్టిన వారినందరిని పేర్కొనెనేగాని, వారందరయోధ్యా పట్టణమున రాజ్యముచేసి నారనిచెప్పియుండలేదు-అందు కొందరు మాత్రమే రాజులనిచెప్పబడెను- మనము కాళిదాసు కంటె గొప్పపండితులముకాము. ఆమహాకవి తాను వ్రాసినట్లు "రఘువంశ కావ్యమునందు "ఇక్ష్వాకువంశప్రభవః" అనిమొదలిడి, వైవస్వత మనువును, దిలీపుని, రఘుమహారాజును, అజమహారాజును, అతనికి విదర్భాధీశ్వరుడగు, భోజునిచెల్లెలైన "ఇందుమతి" యనెడిభార్యా యందు దశరథమహారాజనియు, కాన్పించెనేగాని, యెక్కువమందిని కాన్పించలేదు - ఇందునుబట్టి అయోధ్యరాజులు 6 గురును మాత్రమే

గాని 34 గురును రాజులేయని కాన్పించుటలేదు. కాబట్టి 34 గురును రాజ్యముచేసినవారే యనుకొని తమ రూహించినసంఖ్యను 34 చే గుణించగా యెక్కువసంఖ్య వచ్చెను గాన రాములవారు హిందూ దేశపురాజనుట నమ్మకూడదనిరి. ఇంతేకాక, యొక గ్రామము యొక్కగాని, పట్టణముయొక్కగాని, నిర్మాణకాల మెద్దియో నిశ్చయింపలేదే యనుకొందము. అంతమాత్రముచే ఆ గ్రామమున పుట్టినవారా దేశస్థులే కారనుట యెంత యుక్తమో బుద్ధిమంతులే ఆలోచింపనగును.

—* దశరథాదుల జీవితకాలచర్య *—

ఇక దశరథాదుల పరిమితి, నమ్మతగినదియా యని యందురేమో! ఖగోళశాస్త్రవేత్తలు కాలమును యుగభేదములుగ విభజించి యిప్పటివారి కంటె ఆ యా యుగముల జనుల యాయుర్దాయకాలమును శక్తిసామర్థ్యాదులును చాల యెక్కువగ నుండెనని చెప్పిరి. క్రైస్తవవేద మను బైబిలునందు చెప్పబడిన ప్రకారము క్రీ॥ పూ॥ 4000 సం॥ క్రిందట అనగా కొంచెమెంచుమించు మన కలియుగారంభమందలి జనుల ఆయుర్దాయకాలము సుమారు 1000 సం॥ అని తెలియుచున్నది. అందుచుబట్టి కూడా అంతకు పూర్వయుగముల వా రంతకంటె యెక్కువ కాలమే జీవించియుండవలె. దీనిని కూడా నమ్మక, ఖగోళశాస్త్రజ్ఞానమున్ను లేనివారు రామాయణకావ్యము లోకులకు సీతారాముల జీవితచరిత్రములనుండి యనేక నిరుపమానములైన నీతులను లోకమునందలి స్త్రీపురుషాదులు నేర్చుకొని యోగ్య ప్రవర్తనకలవారగుటకును లోకమున కిట్టి మహోపకారము కలుగుటకును భావాలంకారము కిట్టిపై మనస్సున పట్టుటకునుకూడా రామాయణముకావ్యములవలె నలంకారాములతో వ్రాసి రని మాత్రమే తెలుసుకొనవలె. ఇంకొక విషయము

(b) రాములవారు జన్మించక పూర్వమే వాల్మీకిమహర్షి రామచరిత్రనంతయు బహుకాలమునకు ముందుగా వ్రాసిరట. అట్లు

వ్రాయుట సాధ్యమా? యని బహుమందికి సంశయముండును. అందు లకు సమాధాన మేమన

పూర్వకాలపు వేదసూక్తములందలి ఖగోళ శాస్త్రపరిశ్రమ వ్రాయబడిన పంచాంగములు కొన్నిటిని, ఆర్యసంతతు లోకరియుండి మరియొకరు వీడిపోకమునుపు, గ్రీకులు, పారశీకులు కొన్నిటిని, తరు వాత అలెగ్జాండరు పంజాబుపై దండయాత్ర చేసినప్పు డాతనితో వచ్చిన పండితులు, హిందూదేశపు ఆర్యులయొద్ద గ్రహించు పాశ్చా త్యదేశములలో వ్యాపింపజేసిన శాస్త్రములలో, ఖగోళశాస్త్రమును బట్టి, మనవారివలెనే పాశ్చాత్యులును, ముందు రాబోయెడు, సూర్య చంద్ర గ్రహణము లేదిటన, యెన్నిఘడియలకు, యేవైపుగా పుట్టి యేవైపుగా విడుచునో, అవి జరుగకపూర్వము బహుకాలమునకు పూర్వమే చెప్పుచుండుట మనకు తెలిసినవిషయమే. అట్లే తోకచుక్క లెట్టివి, యేవైపుగా, యెప్పుడుపుట్టి యెట్లస్తమించునో మనవారు చెప్పగలిగినట్లే పాశ్చాత్యులుకూడా అవి పుట్టకపూర్వము కొంత కాలమునకు ముందే చెప్పనేర్చిరి.

ఈ ఖగోళశాస్త్రపరిశ్రమ నింక యెక్కువగాచేసి, మనపూర్వ ఋషులలో భరద్వాజులు, భృగుమహర్షి, శుక్రాచార్యులు మొదలగు వారు కొందరద్భుతమైన నాడీగ్రంథముల రచించిరి. అందు భర ద్వాజనాడి, భృగుశుక్రనాడి, యిప్పటికిని తాటియాకుల సంపుటము లలో వ్రాయబడినవి కడలూరునందొక వైష్ణవునియొద్ద మొదటి నాడీగ్రంథమును, జగ్గయ్యపేట లో నొక వైదికులయొద్ద రెండవ నాడీ గ్రంథమును, ద్రావిడదేశములో నొక మొదలారియొద్ద నొక ద్రావిడ నాడీ గ్రంథమునున్నవి. వీటినుండి నాస్నేహితులు కొందరు తమజాత కముల వ్రాయించి తెప్పించుకొనిరి. నాలుగువేల సంవత్సరముల క్రింద వ్రాయబడిన యీ గ్రంథములలో నిప్పటివారి జీవచరిత్రలు యథార్థముగా వ్రాయబడియుండుట యత్యాశ్చర్యకరము. బెజవాడ మిషను పాఠశాలలో బహుకాలము. య్యేగా ర్కిూడా ఉపాధ్యాయు లుగా ఉండి, తరువాత ప్లీడరుపనిచేసిన మాడభూషి వెంకటాచార్యుల

వారిని గూర్చి "విష్ణుభక్త కులోత్జాతః వైష్ణవాచార భాగ్యవాన్, నదీమాతృక దేశేషుకుగ్రామే మాతృగేహగేజవ సంచమితి ప్రాహుహు" అనియు, "బాలకానాంసు శిక్షకః తస్మాద్విసర్జమానేన, న్యాయస్థానేషుభావహం" అనియు, ఆయనకుమార్తెలలో నొక చిన్నదానిగూర్చి, అవరేకోభ వేత్స్యాధ్వీ మాంగల్యేనమరిష్యతి" అని పెండ్లి అయినతరువాత చనిపోవునవియు, భారద్వాజ నాడినుండి తెప్పించిన వారి జాతక విషయములన్నియు సత్యముగానుండెను ఇట్టి యితర నాడీ గ్రంథములనుండి వ్రాయించి తెచ్చుకున్న వారి జాతకముల సంగతిచూచినవారందలి సత్యమును కార్శ్న్యపడక మానరు. ఈ నాడీ గ్రంథముల యదార్థమును జాగ్రతగా పరిశీలించి, వాటియందు నమ్మకము కుదిరి పాశ్చాత్యులు కొందరు ముఖ్యముగా జర్మనుదేశస్థులు కొన్ని నాడీగ్రంథముల మన దేశస్థులయొద్ద సంపాదించి తీసుకొని వెళ్ళినట్లు తెలియుచున్నది.

—* నాడీ గ్రంథముల సత్యమునుగూర్చి * —

ఇట్టుభవిష్యత్పురాణమను గ్రంథము సుమారు 4000సం॥ క్రింద వ్రాయబడి, బొంబాయిలోని వెంకటేశ్వర ముద్రాక్షరశాల యందు 1832 సంII న అనగా 104 సం॥ ముద్రింపబడిన దానిలో నిప్పటి సంగతులనేకములు వ్రాయుటలో యిప్పుడు సుమారరువదిమూడు సంవత్సరముల వయస్సుగల గాంధీగారినిగూర్చి వ్రాయబడియుండుట యాశ్చర్యకరము. విక్టోర్యా-ఎడ్వర్డుగార్లను కొన్పించుచు.

ఈ విధమైన ఖగోళశాస్త్ర పరిశ్రమవలననే వాల్మీకి మహర్షి శ్రీరాములవారి జీవిత చరిత్రను ఆయన పుట్టుటకు పూర్వమే వ్రాయ గలిగెననుటకు సందేహముండదు. ఆరామాయణమునందు విశదీకరించిన జన్మకాలమునుబట్టియు"హోరానువర్ణనము" "కాల ప్రకాశిక" యనెడి గ్రంథములలో వ్రాయబడిన రాములవారి జాతక చక్రములను, అందు చెప్పబడిన ఆయని జీవితమును గూర్చియు మిగుల సం

గ్రహములగ నీ క్రింది గీతక్రిం గ్రాసి కాన్పింపబడియె. అది యెట్లన.

		మే.	వృ.	మి.	
మీ	శు ౧౨	ర 3 బు 2			
కుం	కే ౨	రాశి చక్రము		లచ ౪ గు ౯	క
మ	మ 3			రా ౭	సిం
ధ					
		వృ.	తు.	క.	

శ శు		కే	మ
	అంశ చక్రము.		చం
			గు
	రా	బు	

స్వస్తిశ్రీ వైవస్వత మన్వంతరే - త్రేతాయాం - విళంబినామ సంవత్సర మేషమాసే - చైత్రశు॥ బుధవాసరే - పునర్వసు నక్షత్రే - మధ్యాహ్నే - కర్కాటక లగ్నే పంచగ్రహో చ్చస్థితేషు శ్రీరామ జననం - ఇందు గురుదశాశేషం 4 సం॥ శనిలో బుధాంతరం - తృతీయాధిపతి యగుటచే, 8 వ సం॥ న చైత్ర శు ౯ నాడు వనయానము - తరువాత సిద్ధాశ్రమం - చైత్ర శు ౪ వతేది 12 సం॥ కాలమహాధ్యావానము - ఆ సం॥ శు ౯ బుధదశలో - బుధభుక్తియందు వ్యయాధిపత్యదోషముచే వనవాసారంభము - కేతుభుక్తిపరమ చిత్రకూటనివాసం - 14 సం॥ శు—బుధదశలో ఆంగీరస సం॥ చైత్ర శు ౭ సీతాపహరణం - శ్రీముఖ స॥ చైత్ర 3 సీతాలాభం— ౯ నాడు భరద్వాజాశ్రమ ప్రవేశము - షష్టి నాడ అయోధ్యచేరుట - మరునాడు సప్తమి విపుష్యనక్షత్రమున శ్రీరామ పట్టాభిషేకమహోత్సవము - ఇంక విపులముగ ప్రమాణవచనములతోనున్న దాని పై విధముగ సంగ్రహింపబడె.

రవి - కుజ - గురు - శుక్ర. లనుచ్చయందుండుటచే - పంచోచ్చేలోకనాయకః - అనియు శ్లో॥ సూర్యేస్వోచ్చగతే జాతస్సేనా పత్యమవాప్నుయాత్ । భౌమేస్వోచ్చగతే జాతో ధనేరాజాధిపస్యతి - గురోస్స్వోచ్చగతే జాతో ధనీరాజ్యాధిపోభవేత్ - శుక్రస్స్వోచ్చగతే జాతో రాజ్యాధిప సమోభవేత్ । మిహిరాచార్యులు ద్రుఢసౌహార్దో వినతః స్వబంధుసన్మానకృద్ధనేశశ్చ - రవిబుధయోగఫలం.

ఈవిషయమే వాల్మీకి రామాయణము బాలకాండ 18 సర్గలో:—

శ్లో॥ నక్షత్రేఽదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు - గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతావిందునాసహ॥ ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతమ్ । కౌసల్యాజనయద్రామం సర్వలక్షణసంయుతమ్॥

—* లక్ష్మణ భరత శత్రుఘ్నులు, కల్పింపబడినవారు కారు *—

(20) భారతకథయందలి ధర్మరాజు, భీమ, నకులసహదేవులు నిజమగు మనుష్యులుగాక, కల్పింపబడిన మనుష్యులైనట్లే, రామాయణమునందలి లక్ష్మణ, భరత శత్రుఘ్నులుకూడా కల్పింపబడిన యబద్ధపు మనుష్యులేగాని, నిజమైన మనుష్యులు కారనియు, న్యూబియా దేవాలయములోని రేమిసెస్ పెద్దవిగ్రహములు రెండొక చోటను; మరిరెండింకొక చోటను చెక్కబడియున్న వాటిలోని మొదటి రెండును రామలక్ష్మణులనియు, మరియొక రెండును భరతశత్రుఘ్నులనియు, వారు రాములవారి తమ్ములనియు భారతీయులబద్ధపు కల్పన చేసిరని, బి-య్యేగారు వ్రాసిరి.

వీరిట్లు వ్రాసినందులకు పూర్వగ్రంధ ప్రమాణములుగాని, చరిత్రా ప్రమాణములుగాని యేమాత్రమును చూపియుండలేదు, రేమిసెస్‌నకు సోదరులు లేనందున, రాములవారికికూడ సోదరులు లేరని చెప్పినగాని, రాములవారు, రేమిసెస్సనెడివాదన నిలువజాలదని, యూహించివ్రాసిరేగాని అది యెంతమాత్రమును సత్యము కాదని చదువరులకు తోచకమానదు. ఇట్లే రెమిసెస్‌కుండిన ముగ్గుభార్యలను దశరథుని, భార్యలనియు, రాములవారి తల్లులని యబద్ధమును వ్రాసినట్లు పొరబాటుగ వ్రాసిరి. దానియభిప్రాయము, వారు ఆయన తల్లులుగారనియు భార్యలేయని యనుటయే. ఇట్టిది ఘోర పాపముక్రింద సంక్రమించెడి యభిప్రాయమగును. ధర్మరాజాదులు కల్పితమనుష్యులు కారనియు, నిజమైన భారతయోధులనియు, భారత భాగవతాదులయందును, అష్టాదశ మహాపురాణములయందు వారిని గురించి చెప్పబడిన చరిత్రయంతయు, అబద్ధమును, బి-య్యేగారి యూహామాట్లకు మాత్రమేనిజమునా? పాండవులజ్ఞాతవాసమునందు మారుపేర్లతోనుండి, ధర్మరాజు కంకుభొట్లు అనెడినామాంతరముతో నుండగా, ఆయనపేర "కంకిపాడు" అను గ్రామమిప్పటికినుండుటయు, ధర్మరాజు గండకినదియొద్దనుండి, భీమునిచే సాలగ్రామశిల దెప్పించి, మంగళగిరి దేవాలయనిర్మాణ మాయనచేసినదిగా మంగళగిరి, స్థల

పురాణమునందు చెప్పబడియుండుటయు, భీముని పేర, భీమేశ్వరము, భీమవరం, భీమనది మొదలగు నింకననేక ప్రసిద్ధస్థలము లేర్పడియుండుటయు; నకులుని పేర "నెక్కలమను" గ్రామనిర్మాణమగుటయు, వారు చేసిన యనేక యుద్ధములను గూర్చి పూర్వ గ్రంధములనేకములలో వివరించియున్న ప్రమాణములన్నియు యబద్ధమును, యేపూర్వ గ్రంధాధారమును లేక, కేవలయూహాపై యేదో కారణము మనస్సులో నుంచుకొని, బి-య్యేగారు చేసిన కల్పనయొక్కటే నిజమనినచో తెలిసినవారు నవ్వకుందురా? ఈవిధముగానే లక్ష్మణ, భరతశత్రుఘ్నుల జన్మకాలములను గూర్చియు, వారుచేసిన యద్భుతకృత్యములను గూర్చియు పూర్వ ఋషిప్రోక్తములైన యనేక రామాయణ గ్రంధములందును, పురాణాదులయందును, చెప్పబడిన విషయములన్నియు నబద్ధమును బి-య్యేగారివి కేవలకల్పితములుననుట యబద్ధము కాకుండునా? భరత లక్ష్మణాదుల జన్మనక్షత్రలగ్నాదులుకూడా స్పష్టముగా నీక్రింది విధమున వివరింపబడియుండె:—"శ్లో" పుష్యేజాతస్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః అనియు ॥ సార్పేజాతేతు సౌమిత్రి, కుళీరేఽభ్యుదితే రవౌ" అనగా, ప్రసన్నమగు బుద్ధిగలభరతుడు మీనలగ్నములో పుష్యనక్షత్రములో గూడిన తిధియందును, లక్ష్మణశత్రుఘ్నులు కర్కటకలగ్నములో సూర్యుడుచ్చయందుండగా, ఆశ్లేషానక్షత్రముతో గూడిన తిధియందును,జన్మించిరనిస్పష్టముగా చెప్పబడిన ప్రమాణములబద్ధమును, యేప్రమాణములు కానరాని, బి-య్యేగారికల్పన నిజమనుటహాస్యాస్పదము కాదా!

—* లక్ష్మణాదులు కల్పిత మనుజులనుట యసత్యము *—

ఇంతేగాక హిందూదేశము నందిప్పటికినేకవేల దేవాలయములలో, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, సీతా విగ్రహములను ప్రతిష్టలుచేయించి యనేకకోట్ల జనులు ప్రతినిత్యము పూజలు చేయించుచు, నిత్యమును దర్శించి వచ్చుచున్నారు గదా? అందనేకులు చతుశ్శాస్త్రపండితులును, ఆంగ్లభాషామల యందు పేరుమోగి అన్యమత గ్రంధములను కూడా విశేషము పఠించి, గొప్ప గొప్ప యుద్యోగములు చేసి, ఖింభమ పుచ్చుకున్న ప్రసిద్ధులుకూడా బహుదూ

ర ప్రయాణముచేసి భద్రాది మొదలగు ప్రదేశములందలి యనాది స్థలములందలి దేవాలయములలోని రామ, లక్ష్మణ, సీతా విగ్రహ ముల సేవించి, సహస్రనామ పూజలంజేయించుచున్నార్యగదా? వీరందరును తెలివిహీనులును బి. య్యేగార్వొకరు మాత్రమే యఖండ తెలివి గలవారేమో? పూర్వకాలమునందే జనక చక్రవర్తి, సీతా వివాహ కాలమున, ఊర్మిళ, మాండవి, శ్రుతకీర్తి, యనెడి తన యులకు ముగ్గురు రాజకన్యకలను, బద్ధపు, కల్పిత మనుష్యులైన, భరత, లక్ష్మణ, శత్రుఘ్నులకిచ్చి వివాహము చేయునంతటి బుద్ధి హీనుఁడును బి.య్యేగారీనాటి కంతకంటె తెలివిగలవారేమో? ఇట్టి వ్రాత లసత్యములని విద్యావంతులనక మానరు. భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు, శ్రీరాములవారి సోదరులును నిజమైన మనుష్యులే యని యనేక, ఋషిప్రోక్తములైన రామాయణములు చాటి చెప్పు చున్నవి గాన, బి.య్యే గారి వ్రాతలసత్యములే గాని యెంతమాత్ర మును నిజములు కావు

(21) వాల్మీకి రామాయణ కర్తకు భూగోళ విషయముగాని, చరిత్రా విషయముగాని తెలియనందియు, యేలయన. లంకాపట్టణము నకు రాములవారు వెళ్ళుచున్నప్పుడు మార్గమధ్యమునందుండిన బహుప్రసిద్ధమైన కాశీపట్టణము, సంగతి చెప్పలేదనియు, కొన్ని నదు లును, యెడారులును, యిప్పుడున్న విధమున నుండలేదనియు కారణ ములఁ గాన్పించిరి. ఇందులకు సమాధానమేమన:— శ్రీరాములవారు 14 సం॥ అరణ్యవాసము చేసివచ్చెదనని, తనతండ్రికి మొదటవాగ్దత్త ముచేసెనుగాన, పట్టణములలోనికి ప్రవేశింపరు. కాశీపట్టణములోని, కాయన వెళ్ళనందున, ఆపట్టణమును ఆయన మార్గమధ్యమునందు న్నను దాని పేరొక్కనక విడువబడెను. తక్కిన విషయములు, "చార్లెస్-జాపెల్" అనెడి, భూగోళ శాస్త్రవేత్త వ్రాసిన, యీక్రింది విషయమును చదివినచో, బి.య్యేగారి సందేహ, నివృత్తి కాగలదు. అదేమన:— క్రీ॥ పూ॥ సుమారు 500 సం॥ క్రిందట, డెరయస్, అనెడి పారశీకదేశపురాజు సింధునదీ ప్రాంతముల నాక్రమించెననియు, క్రీ॥పూ॥ 326-వ సం॥న అలెగ్జాండరు దండెత్తినపుడు, పారశీకములకు,

హిందూ దేశమునకును సింధునదియే సరిహద్దనియు, అప్పుడు సింధు పంజాబు దేశములు, హిందూ రాజుల పరిపాలనలో నుండెననియు, అప్పటి ఫలవంతప్రదేశము లిప్పుడెడారులుగనుండెననియు, అప్పటి పంజాబు నదులమార్గములిప్పుడు మారిపోయియుండెననియు కాన్పించెను. ఇట్టిస్థితులు సహజములేగాన, క్రీ॥పూ॥ 4000 సం॥ నాడు రామాయణ కథా కాలమునకును, యిప్పటికిని, దేశమునందెన్నియో మార్పులు తప్పక కలుగును. అయినను రామాయణమునందు చెప్పబడిన బహుప్రదేశము లిప్పటికిని కాన్పించుచునేయున్నవి అవెవ్వియన:— అయోధ్య సరయూనదిపైనుండుటయు, గంగానది, ప్రయాగ, చిత్రకూటము, వాల్మీకాశ్రమ ప్రదేశము, అగస్త్యాశ్రమ ప్రదేశము, పర్ణశాల, గోదావరీనది, పంప, కిష్కింధ, దండకారణ్యము, దక్షిణసముద్రతీరము, వారధి, లంకయు, స్పష్టముగ గాన్పించుచునేయున్నవి. కాన వాల్మీకికి భూగోళ శాస్త్రజ్ఞానము లేకపోలేదు.

(a)అయితే, బియ్యేగారు లంకాపట్టణమని చెప్పిన "కేడష్" పట్టణము "టెల్ నబీషు" అనియో, ఒక సరస్సులోనుండిన దీవియో, లేక, ఒక నదియొక్క వంకరతిరిగిన ప్రదేశమునందలి, దీవివలెనుండునదియో, నిర్ధారణచేయ వీలులేనట్లు చెప్పెడివారు భూగోళ శాస్త్రవేత్తలేమో గ్రహింపజాలకున్నాము.

(b) రామాయణమున చెప్పబడిన కొన్ని ప్రదేశములనైనా చూచిరావలయుననెడి యూహతో నేను 36 సం॥ మార్చి 25 వ తేదీమొదలు 28 వరకు, పర్ణశాలప్రదేశమువరకు చూచివచ్చితిని- అందీక్రిందినిదర్శనము లిప్పటికిని కాన్పించుచున్నవి. అవెవ్వన:— దండకారణ్యమనెడి, అతివిపులమైన మహారణ్యము, పంచవటి, లేక, పర్ణశాల, గోదావరియొడ్డుననే యుండుటయు; గోదావరి నది నుండి, మైలు వెడలి వర్షాకాలము నందుమాత్రమే నీరుండెడిది, సీత వాగు, అనెడి యొకవాగును, అందు సీత ప్రతినిత్యమును, స్నానము చేయుచుండెడిదనియు, బట్టలారవేయుచోటనియు, అచ్చటి చిన్న గ్రామమునందలి, జనులుచెప్పెడి రాతిబండల ప్రదేశమును, రావణుడు సీతను వెల్లగించిన ప్రదేశమని చెప్పబడు "రావణకొలను" అనెడి



రొక చిన్న గుంటవంటి ప్రదేశమును; అచ్చట పూర్వకాలపు 5 వట వృక్షముల విత్తనములనుండి బైలువెడలుచువచ్చిన ... "అరదొక్కెన" మర్రిచెట్టును; అచ్చటనే రాములవారి పాదమని యచ్చటివారు చెప్పెడియొక పెద్దపురుషునుని పాదమును ఒక చిన్న లే... రొక రాతిపలకయు, సీత పాదములని, యచ్చటివారు చెప్పెడి, రెండు స్త్రీ పాదములుగల, మరియొక చిన్నరాతిబండయు, శ్రీరామగిరి, లక్ష్మణగుట్ట, అంరులకు కొంతదూరమునునుండు, శబరి యాశ్రమ మనెడి ప్రదేశమును; శబరిపేరుపెట్టబడిన, శబరినదియనెడి గోదావరి యుపనదియు; శీతాకాలమున, సీత స్నానముచేయుటకై లక్ష్మణుడు, తనబాణమును పాతాళ లోకమునకుకొట్టి వేడినీళ్ళు తెప్పించిన గుండ మని యాప్రదేశజనులు చెప్పునట్టియు, యిప్పటికిని విశేష వేడినీళ్ళే గల, గోదావరిలోని యొక యుష్ణగుండమును, అచ్చటికి కొంతదూర మున, పూర్వము ఖరదూషణులు దొమ్మిగావచ్చిన ప్రదేశమని చెప్పబడు "దొమ్మగూడెమును" జటాయువు, నివసించినతావని చెప్పబడు "జటపాక" లేక, "జటపాకయు" జటాయువు రెక్కపడిపోయిన ప్రదేశమనబడు- "రెక్కపల్లె" లేక, "రేకపల్లె" యనునవి గాన్పించు చున్నవి.

(c) ఇవేగాక, సీతయు రాములవారును సుఖముగా నిద్రించిన ప్రదేశమని చెప్పబడునట్టియు, గోదావరినదికి సమీపమునానుండి నట్టియు, నొకగుట్టయైన, భద్రగిరి యిప్పుడు మహావైభవముతోనున్నది. దానినిగూర్చి ముందువ్రాయబోవు "హింసాపరాభిమానులగు సోదర సోదరీమణులకు విజ్ఞాపనము" అనెడి శీర్షికలో వివరింపబడును- ఇప్పుడు వాల్మీకికి, చరిత్రా విషయము తెలియదని బిష్యోగారు వ్రాసిన విషయము విమర్శింపవలగు ఎట్లన.

(d) వాల్మీకి మహర్షి రామాయణ కథ లోకమునకు మహోపకారముగా నుండుటకై, కావ్యపద్ధతిని వ్రాసెనేగాని, యిప్పటి యాంగ్లేయ చరిత్రాపద్ధతిని జరిగిన సంగతులు ... వ్రాయలేదు

డు. రామ లక్ష్మణ భరత శత్రుఘ్న, సీతా, కౌసల్య, సుమిత్రాదుల జీవితముల వలన, జనులకు, పితృవాక్య పరిపాలనా పద్ధతియు, నిష్కల్మష సౌభ్రాతృత్వ విధమును, పురుషుల కుండవలసిన, పరస్త్రీవిముఖతయు, ఏకపత్నీవ్రతత్వమును, స్త్రీలకుండవలసిన నిరుపమానపాతివ్రత్యధర్మమును, రాజులకుండ వలసిన దుష్టశిక్షణ, శిష్టపరిపాలనాదులు మొదలగు బహువిధనీతులు, జనుల మనస్సులకు పట్టివారునీతి ప్రవర్తనకలవారగుటయే ముఖ్యోద్దేశముతోను, తరువాత చరిత్రావిషయములను. విద్యార్థుల కలంకారాదిబహు విషయములను, ఆ కాల మునందుండిన, భారతదేశ భూగోళశాస్త్ర విషయాదులుకూడా చూపుచునే, రామాయణమను మహాకావ్య మతిచమత్కారముగా వ్రాసెనుగాని, కేవలచరిత్రా విషయములమాత్రమే ఉటంకించివిడువ లేదుగాన, ఆయన యత్యద్భుత చరిత్రకారుడే యనవలయు

(22) పేర్లలోని కొన్నియక్షరముల కించుకపోలిక యున్నంత మాత్రమున, వాని జీవితచరిత్రలలో నించుకైన సామ్యము లేకున్నను వారు వీరేయనుట యసందర్భము. అట్టివానిలో a)"రాములవారు" "రేమిసెస్" అనియు, (b) అగస్త్యమహర్షి, అకస్టసుసీజరు, అనియు-(c) లోపాముద్ర, లివియా- అనియు- (d) అబ్రహాము బ్రహ్మ అనియు-(e) సారా సరస్వతి యనియు, యిట్టివాటిని, చూపిరి-వీటిసత్యము క్రింద విమర్శింపబడును-ఎట్లన:—

(a)"రాము" "రేమిసెస్" అను పేర్లయందించుక యక్షరములలో పోలికయుండుటచేతగాని, వారిద్దరును రాజవంశమువారే యగుటచేతగాని కొందరు శత్రురాజులపైదండయాత్రలు చేయునప్పుడు కొన్ని యరణ్యములు నదులును దాటి, శత్రురాజులతో యుద్ధముచేసియోడించుట మొదలగు కార్యములు వీరేగాక, ఔరంగజేబు మొదలగు వారుకూడా చేసినవే-అంతమాత్రమున వారే, వీరని. యనుటకు వీలు లేదు-వారి జీవితచరిత్రలొక్కటిగానున్నవేమో యీ క్రింద విమర్శించి చూతముగాక—

రాములవారు తన 13 వ వయస్సు- బాల్యదశయందే, యెట్టి బలాఢ్యులుకూడ యెత్తి యెక్కుబెట్టుటకు సాధ్యముకాని గొప్పవిల్లు నవలీలనెత్తి యెక్కుబెట్టగా రాములవారి భుజబలమున ఆ ధనస్సు, లోకములు దద్దరిల్లిపోవునంతటి మహాధ్వనితో విరిగిపోయినందులకు, మిథిలాధీశ్వరుండైన జనకచక్రవర్తి యాశ్చర్యమానసుడై తన కుమార్తెయైన సీతను శ్రీరాములకును లక్ష్మణ భరతశత్రుఘ్నులకు, నూర్మిళ, మాండవి, శ్రుతకీర్తి యను కన్యలనిచ్చి వివాహము చేయగా వారును, శ్రీరామచంద్రులును యేకపత్నీవ్రతులై యుండిరి. రేమిసెస్ న కట్టుగాక, ముగ్గురు భార్యలుండిరి అందుతనకు 51 వ వయస్సున 44 సంవత్సరముల పసిబాలికను వివాహమాడుటయేగాక అనేకమంది ముండలనుకూడా ఉంచుకొనినట్లును 170 మందిని కనినట్లును కాన్పించుచున్నది రేమిసెస్ నకు తమ్ములు లేనందున, రాములకు తమ్ములు లేరనియు, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు రాములవారి తమ్ములుకారనియు అబద్ధపు కల్పితమనుష్యులని బి. య్యే గారు వ్రాసినట్లే, "రేమిసెస్" "వలెనే" రాములవారుకూడా యేకపత్నీవ్రతుడుకాడనియు ముండలముతాకోరనియు, నెవరైనా చెప్పదలచి మందరయనెడిగూను దాసీది కైకేయి మనస్సువిరిచి, శ్రీరాములయందు ద్వేషముపుట్టించుసందర్భములో (అయోధ్య కాండము-8 వ సర్గయందలి) "శ్లో॥ హృష్టాః ఖలుభవిష్యంతి రామస్యపరమాస్త్రియః॥" అని, రాములవారికి పట్టాభిషేకమైనచో, రాములవారి "యుత్తమపరిచారిక స్త్రీలుసంతోషింతురు, అనిచెప్పెనేగాని, వారు భార్యలనిగాని, లంజలనిగాని, చెప్పలేదు, ఇట్లుచెప్పినచో కైకేయికూడా నమ్మదని తెలియును. ఉంపుడు లంజలైనచో ఉత్తమస్త్రీలు కానేరరు. భార్యలైనచో, భార్య పత్ని, సతీ, యిత్యాదిపదములుండగా, స్త్రీలు, అని యేలచెప్పవలె. భార్యలే యైనయెడల వారిపేర్లను యేరాజుల కుమార్తెలైనది తెలుపబడియేయుండును. కావున, రాముడేకపత్నివ్రతుడును, "రేమిసెస్" ముండలముతాకోరనుటయు నిర్వివాదాంశమే. ఉభయులకిట్టి భేదము కాన్పించుచుండగా, రాములు, రేమిసెస్, అనుట కేవలకల్పనయే గాని నిజముకాదని స్పష్టమగుచున్నది. ఇంకనిట్టి భేదములుభయులకు

వేయికాన్పించుచున్నవి. ఇప్పుడు శికస్తులోనున్న పురాతన విజయ నగర ప్రదేశముననున్న "హాజార్ రామాలయ" స్తంభములపై శ్రీరామచర్యలుగల విగ్రహములు వేయి చెక్కబడియున్నవి. అం దొక్క చర్యమైనను లేమిననకుచెందవు. అయిన నింకనొకటి రెంటిని మాత్ర మిచ్చో కాన్పించెద. అవెవ్వియన:— సీతా వివాహా నంతర మయోధ్యకు వెళ్లుచుండగా మార్గమధ్యమున, క్షత్రియకుల నాశనము చేయుచున్న పరశురాముడు యుద్ధమునకు తలపడినందున నాతని నవలీల జయించి, యాతడు బ్రాహ్మణు డగుటచే, చంపనొల్లక యావజ్జీవము, తపంబు జేయ బంపు టయు; దశరథుడొకప్పుడు తన మూడవ భార్యయైన కైక కిచ్చెద నని ప్రమాణముచేసిన రెండువరముల నామె రామ పట్టాభిషేక ప్రయత్నకాలమున, తిరిగి యావరముల నివ్వడిచ్చునట్లు ప్రమాణము చేయించుకుని, అందొకవరము, శ్రీరాముల 14 సంవత్స రారణ్యవాస మున కంపుమని కోరుటయు, తాను ప్రమాణపూర్వకముగా చేసిన వాగ్దత్తమును నెరవేర్చకుండదలంచుటను రాముల వారెరింగి యిక్ష్వా కువంశ ప్రభువులలో నింతవరకబద్ధమాడిన వారొక్కరును లేరనియు తాను 14 సంవత్సరములను 14 దినములవలె గడపివచ్చెదనని చెప్పి, తండ్రిని సమాధానపరచి, తననొక దినమైన నెడబాసి యుండజాలని మహాపతివ్రతయగు సీతతోడను, సీతా రాము లరణ్యవాసమున కేగదలంచుటను తెలిసిన, సవతితమ్ముడైన లక్ష్మణుడు వారలకరణ్య ములో సేవచేయుటకై తానును 14 సంవత్సరములు అరణ్యావాసము నకు వెళ్ళదలచి, తనతల్లియైన సుమిత్రను శెలవిమ్మని ప్రార్థింపగా, నామెయు, సీతారాముల, తలిదండ్రులవలెను, నరణ్య మయోధ్య వలెను భావించి సుఖముగా వెళ్ళుమనియు యిచ్చిన యంగీకారము బడసివచ్చిన లక్ష్మణుని తోడను నరణ్యమునకేగి, పంచవటియందు ముగ్గురు వసించుచుండగా, లంకాధిపతియగు రావణుడు మోసముచే సీత నెత్తుకొనిపోవుటయు; రామలక్ష్మణులు, రావణ, కుంభకర్ణ, మేఘనాదాదుల సంహరించుటయు; పరభార్యాపహారియగు రావ

ణుని కపరక్రియలు చేయనని, రావణసోదరుడగు విభీషణుడనుటయు; రావణుడు దుర్మార్గుడైనను, గొప్ప రాజుకావున రాజపరిభవముతో నపరక్రియలు చేయుమని, విభీషణుని మందలించి, శ్రీరాముడు వారాతకిని తమ్మునిచే నపరక్రియలుచేయించి, లక్ష్మణునిచే విభీషణునికిలంకా రాజ్య పట్టాభిషేకము చేయించుటయు, రావణునిచే చెరపెట్టబడినందున, సీత యగ్ని ప్రవేశమై తన నిరూపమాన పాతివ్రత్యమును ప్రకటించినమీద శ్రీరాములామె నంగీకరించి, సీతా, లక్ష్మణ, హనుమ, త్సుగ్రీవ, విభీషణ, జాంబవ, దాంగదాదులతో, నాకాశవిమానంబు నెక్కి, యయోధ్యాపట్టణము ప్రవేశించుటయు, అక్కడ రాముల వారి మరియొక సోదరుడైన భరతుడు శ్రీరాముల పాదుకలను సింహాసనముపై నుంచి, ఆపాదుకలను తాను సేవించుచు వానిచే రాజ్య పరిపాలన చేయించుచు, తాను నార చీరలు ధరించి భక్తితో గడుపుచు దినములు గడుపుచుండిన, భరతుని, మరియొక తమ్ముడైన శత్రుఘ్నుని, నాలింగనము చేసికొని, తల్లులకు నమస్కారములు చేసి, మరునాడు సకల క్షత్రియులు జనులు చూచుచుండగా సింహాసనాధిరూఢుడై, యిట్లు పూర్వకాలమందును రాజ్యము చేసినవారు లేదని దేశమునందలి సర్వజనులపరిమితానందభరితులై కొనియాడునట్లు చిరకాలము రాజ్యపాలనచేసెను. ఇట్టి గాథలు "రేమిసెస్ చరిత్రలో నేమాత్రము కానరావు.

ఇంతేకాక, మొదటి సెటీకొడుకును, మొదటి రేమిసెస్ మనుమడును, ముండల ముత్తాతయునైన, రెండవ రేమిసెస్‌ను గూర్చి పురాతన ఈజిప్టు చరిత్రలను వ్రాసిన, కొందరు చరిత్రకారులు, రేమిసెస్సు, ఎంతమాత్రము గొప్పవాడు కాడనియు, అతని పూర్వులే గొప్పవారనియు, తాను గొప్పవాడని కొన్ని శాసనములువ్రాసెను, కొన్నిచోట్ల, తనయొక్కయు తన పెద్దలయొక్కయు బొమ్మల చెక్కించుకొనెననిమాత్రమే వ్రాసిరి. శ్రీరాములవారినిప్పటికిని ఆసేతుహిమాచల పర్యంతముండెడి ప్రతిగ్రామము, పట్టణమునందలి కోట్లకొలది జనులు ఆలయములను అమితముగనిర్మించి ప్రత్యహము, వనే

విధముల పూజలు, రామభజనలు, చేయుచుండుట యావన్మందికి తెలిసిన విషయమే. ఇట్టి జగద్విఖ్యాతిగల శ్రీరాములవారిని యల్పశక్తి గలవాడును, వ్యభిచారియు ముండల మురాకోరునగు "రేమిసె" అనుట, రాములవారిని, రామభక్తులను, దేశాభిమానులును, ఆర్య మతాభిమానులునగు, భారతీయులను అవమానించుటయే. రాములవారు రేమిసెస్ అనువాదము శుద్ధాబద్ధమును, అభూతకల్పనయునై యున్నది. రాములవారి కాలము క్రీ॥ పూ॥ 6000 సం॥ పూర్వమును రేమిసిస్ క్రీ॥ పూ॥ 1229-1225 కాలమును బట్టికూడా, రాములవారు, రేమిసిస్ అనుట కేవలకల్పనయేయని రూఢియగుచున్నది.

(227b. ఇంక, ఆగస్టసు సీజరును, అగస్త్య మహర్షియు నొక్కరేనేమో యిట్టి విపర్యాసమును ఆగస్టసుసీజరు, జూలియస్ సీజరుకు పెంపుడుకొడుకు, అగస్త్యమహర్షి యెవనికిని పెంపుడు కొడుకుగాడు. అగస్టసు తనతోబుట్టినదైన "ఆక్టేవియా" కుమారుడైన "మార్సెలస్" అనువాని పెంచుకొని, అట్టి పెంపుడు కుమారునికి, తనకుమార్తెయైన "జూలియాను పెండ్లిచేసినట్లు, మహర్షికూడా, ఒకని పెంచుకొనుటగాని పెంపుడు కుమారునికి, కూతునిచ్చి పెండ్లిచేయుటగాని యెంతమాత్రము జరుగలేదు. సీజరు, తనకూతుమొగుడు చచ్చిపోయినందున, ఆమెకింకొక మొగని దెచ్చి అంటగట్టుటయు, ఆతడామెయందు యిద్దరు కుమారులగని చచ్చిపోయిన వెనుక, సీజరు పెండ్లామైన లివియా తన మొదటి మొగనివలన కనిన "టిబీరియస్" అనువానికిచ్చి, యసభ్యపు మూడవ పెండ్లి చేసినట్లు, మహర్షి యీవిధముగ, వావివరుసలేని పెండ్లింతెప్పుడు చేసియుండలేదు. అగస్త్యమహర్షి, అసాధారణ సంస్కృత పండితుడును మహాకవీశ్వరుడును, సీజరునకు సంస్కృత జ్ఞానమేమాత్రమైన నున్నట్లు సూచనలు కాన్పించుటలేదు. అగస్త్య మహర్షి క్రీ॥ పూ॥ 4000 సం॥ పూర్వపు ఋగ్వేదకాలపు నాడును సీజరు క్రీస్తునాటివాడును, వీరిద్దరికి యేమాత్రపు సంబంధమించుకైనను కాన్పించుట లేనప్పుడు, ఆగస్టసుసీజరు, అగస్త్యమహర్షి యనుట శుద్ధాబద్ధపు కల్పనయని స్పష్టముగ రుజువగుచున్నది.

(22c) లోపాముద్ర" "లివియా" యని చెప్పనగునా? లోపాముద్ర మహర్షికి ధర్మపత్నియే గాని, "లివియా" వలె యిద్దరు మొగుండ్లు కలది కాదు. లివియా, తాను మొదటి" మొగునికి కనిన కొడుకునకు, రెండవమగని కూతురునంటగట్టిన మహాధర్మాత్మురాలు. లోపాముద్ర యట్టి కుపార్యము లెంతమాత్రము చేసియుండలేదు. లోపాముద్ర సంస్కృతపాండిత్యము గలకవిత్వపరాయణను క్రీ॥పూ॥4000 సం॥ క్రిందటిదియు, లివియాకు సంస్కృతమన నేమియో తెలియనిదియు, క్రీస్తుకాలపుది, కాబట్టి, లివియా లోపాముద్రయు నొక్కటే యనుటకూడా సర్వాబద్ధపు కల్పనయే.

(22 d and e) "అబ్రహాము," "బ్రహ్మ" యనియు, "సారా" "సరస్వతి" యనెడి వాదవిమర్శనము:- క్రైస్తవులు తమపవిత్రగ్రంథమని చెప్పెడి, బైబిలునందు వ్రాయబడిన దానినిబట్టి, ఆ బ్రహాము ఆదామునుండి 22 వాడు. హిందూశాస్త్రము [illegible] స్మృతిశాస్త్రములబట్టి బ్రహ్మ మొదట సృష్టింపబడిన వ్యక్తి. బ్రహ్మ [illegible] సకల చరాచర సృష్టిజేయు శక్తిగాని, ప్రళయాంతము [illegible] జీవిత కాలముగాని అబ్రహాము కెంతమాత్రము లేదు అబ్రహామునకు "సారా" యనెడి మొదటి పెండ్లామును, "హాగరు" అనెడి యుంపుడుకత్తెయునున్నట్లు బ్రహ్మకు "సరస్వతి" యనెడి భార్యగాక, [illegible] యుంపుడుకత్తె కూడాయుండియుండలేదు, అబ్రహామునకు ఉంపుడుకత్తెయందు పుట్టిన "సారాయి" అనువానికి, అతడు పుట్టిన 8 వ దినమున, సున్నతీ చేసినట్లు, బ్రహ్మకూడా తనవారికెవ్వరికిని సున్నతి చేసియుండలేదు. అబ్రహాము తనజన్మ భూమిని వదలి [illegible] దేశమునకు వలసపోవుటయు. [illegible] నామె నొకగృహాలో [illegible] సంతానము కనుటయు, [illegible] అబ్రహాము [illegible] పోవుటయు సంతట యతని [illegible] నతని మొదటి పెండ్లాము [illegible] విషయములు బ్రహ్మ కెంతమాత్రము [illegible]

హోము" బ్రహ్మయనుటయు, "సారా" "సరస్వతి యనుటయు, సర్వా
బద్ధమును; కల్పనయేగాని, సత్యమెంతమాత్రమును కానేరవు.

(f) ఇట్లే, అన్యదేశస్థుడగు "భేటసారుడు" "రావణుడ" నియు చెప్పుచు, అతని యన్నయగు "మాయసారుడు" అనువానిని, శ్రీకృష్ణులకాలపు "మురాసురు"డని భ్రమించుటయు, కీర్తిశేషులైన డాక్టర్, కె. ఎమ్ "బెనర్జీ"గారు, తామురచియించిన "ఆర్యుల సాక్ష్యము" (Aryan Witness) అనెడి వ్యాసమున "సిరియా వారు" సురలు" అనియు "అస్సీరియా వారు" "అసురులు" అనుటయు కేవలయూహలేయని తెలియుచున్నది. ఇట్టియూహలచే అసందర్భములే కాన్పించుచున్నవి. ఎట్లన సిరియావారు సురులైనచో దేవతలేకదా? వారితో యుద్ధముచేసి, విరోధియగు "రేమిసెస్"ను రాక్షసుడనవలెగదా? ఇందుచే "రాక్షసనేతయగు రాములవారిని, రాక్షసుడుగా పర్యవసించిన "రేమిసెస్సు" అనుట అసందర్భమును, స్వవచనవిరోధమునయ్యెను. యసందర్భపుయూహలచే, ఓ. యే గారే యొకచో చెప్పినట్లు చెన్నపట్టణమునందొక వంతెనను కట్టిన "హామిల్టన్" (Hamilton) దొరగారిని చెన్నపట్టపు అరవవారు, అక్షరములలోని కొంచెము పోలికయుండుటచే "అంబటన్" అని చెప్పసాగిరి. అరవభాషలో "అంబటన్" అనగా "మంగలి" అనియర్థముగాన హామిల్టన్ కట్టించిన వంతెనను "మంగలివంతెన" అనియు, (barber's Bridge) అని, యిప్పటికిని పిలువబడుచున్నది. కాబట్టి పేర్లలోనుండెడియాపాతసామ్యమునుబట్టి, అసంభవపుయూహలు చేసినచో, యిట్టి ప్రమాదములప్పటికి సంభవించును. ఇక పాశ్చాత్యులు ఇట్టియూహలు చేయుచుండురుగాక

(28) శ్రీరాములవారు సంతతులు ఈజిప్టు ప్రాంతములకు వెళ్ళిన కాలము, మరియు ఫారోరాజులు హిందూదేశమునకువచ్చిన కాలము ముందా? అను విషయ విమర్శనము.

(a) క్రైస్తవులు పవిత్రగ్రంథమని చెప్పెడు బైబిలు ప్రకారము అబ్రహాము అతని సంతతులును ఈజిప్టు దేశ ప్రాంతములకు

వెళ్ళినది క్రీ॥ పూ॥సుమారు 1800 సంవత్సరముల క్రిందనని కాన్పిం చుచున్నది. వీరి సంతతులే లోకము నలుదిక్కులను వ్యాపించె ననెడి, యూహతో హిందూ దేశమునందలి యార్యులుకూడా యీ జిప్తునుండి వచ్చినవారేయని యభిప్రాయపడుదు యూరోపునుండియే నాగరికత హిందూదేశమునకు వ్యాపించినట్లు ప్రాయుటారంభించు చున్నారు. యిదియెంతవరకు సత్యమో విచారింపవలసియున్నది. ఇందుకై యార్యులు హిందూదేశమునకు వచ్చిన కాలనిర్ణయము చేయుటయు, వారికి నాగరికత యెప్పుడు ఎట్లు కలిగినదియు చర్చించుట యవసరము.

(b) ఇందును గురించి పాశ్చాత్యపండితులు కేవలము ఊహ చే చెప్పిన యభిప్రాయానుసారము చూచినను, ఆర్యులీ దేశనివాసమునకు వచ్చుట క్రీ॥ పూర్వము. 2000 సం॥ క్రిందనని యెక్కువదగును షుమారు క్రీ॥ పూ॥ 3000 సం॥ క్రిందటనుంటి, వారిని గురించి యభిప్రాయ ముగ కాన్పించుచున్నది - ఖగోళశాస్త్ర పరిశ్రమచేసి చెప్పిన బాల గంగాధర తిలకుగారి యభిప్రాయానుసారము క్రీ॥ పూ॥ 6000 సం॥ క్రిందటనియు, ఇంక నెక్కువకాలము క్రిందటనని యుకూడ కాన్పించు చున్నది. ఇదిగాక, హిందూదేశమునందలి యయోధ్యానగరనిర్మా ణము, మిథిలానగర నిర్మాణాదులు క్రీ॥ పూ॥ 4000 సం॥ కు పూర్వని కాన్పించుచున్నది అట్లే కాలనిర్ణయము మొదలగు పెక్కుగ్రంథములు కొంచెమించుమించు అప్పటికాలపుదిగా కాన్పించుచున్నవి.

ఇంతేకాక 1927 సం॥ ది 4 వ జనవరి, బుధవారమున వెలు వడిన, "హిందూ, దినపత్రి "లో భూగర్భపరిశోధకులు వరకు నంవత్సరముల క్రిందట కనిపెట్టిన (Archaelogical discoveries శోధ నలలో, పశ్చిమ హిందూదేశమున, పంజాబుమొదలగు ప్రదేశము లందు భూగర్భపాతమైయుండిన పురాతన పట్టణములగూర్చి యొక పెద్దవ్యాసమును ప్రచురించిరి. అందు "మహెంజదారో" యనెడి పట్టణమునుగూర్చి చెప్పుటలో, ఆపట్టణము 18 యకరాలకు యెక్కువ వైశాల్యముకలదనియు, అందలి యొకపురాతన తటాకము 39 అడు గుల పొడువును 23 అడుగులు వెడల్పునుగలిగి, భూగర్భమునకు

క్రింద 9 అడుగులలోతునుకలిగి దానిచుట్టు నొకబలమైన రాతిగోడ కట్టబడినదనియు, ఈ పట్టణమున కుత్తరమున 460 మైళ్ళపైన "హరప్ప" యనెడి మరియొక పురాతన పట్టణము, భూగర్భమున వెలువడెననియు; మహెంజదారోలో కనుబడిన వస్తువులకన్న, చాలా పురాతన వస్తువులు ఈపట్టణమునందొక పెద్ద రాగిపాత్రలో, ననేక విధములగు నాయుధములును, బాకులును, బౌద్ధులవిగ్రహములు గల 150 శిల్పను, యంత్రాలయ ప్రదేశములును, మొదలగువానిని వివరించుచు, యీ పట్టణము నాలుగువేల సంవత్సరములకు పూర్వపు దనియు, యింకనుయెక్కువ కాలముకూడా అయ్యుండవచ్చుననియు, వ్రాసిరి. అవిగాక యిప్పటికిని మంచి స్థితిలోనున్నటియు, ఉత్తర దక్షిణముగా 168 అడుగుల పొడుగును, తూర్పు పడమరలుగా 136 అడుగుల వెడల్పుగలిగినట్టి కట్టడమున్నట్టును, ఆకాశ విమానములు, విద్యుద్దీపములు మొదలగువాని చేయు శాలలున్నట్టు కాన్పించెరి.

ఆర్యులు ఆనాటికే యింత విశాలములగు పట్టణములు కట్టుటకును, ఆపట్టణముల యందట్టి గొప్ప తటాకములు, దివ్యభవనములు, యంత్రాలయాదుల కట్టుటకును యీ పట్టణములార్యుల రాజ్యములకు ముఖ్యపట్టణములై యుండవలయును. ఋగ్వేద పురాతన సంహితలను బట్టి, హిందూరాజ్యములు, హిందూదేశపు వాయువ్యపు దిశను, పంజాబు కపిలదేశములందునున్నట్లు తెలియుచున్నదిగా ప్రొఫెసర్-వెబర్‌గారి వ్రాతలవలన విశదమగుచున్నది. డాక్టర్-వాడెల్ మొద లగునారు చేసిన పరిశ్రమలచే, పురాతనపు ఆర్యసంతతతులే (సుమేరు) "సమేరి రాజులనియు, వారివలననే నాగరికత ఈజిప్టుదేశములకు వ్యాపించినదనియు, ఈజిప్టువారినుండి నాగరీకత మొదట బైలుదేర లేదనియు, యిట్టి మరికొన్నివిషయములు వ్రాయుచు, వీటిని కాదని చెప్పుటకు వీలులేని సంపూర్ణ చరిత్రాంశముల నిజస్థితులని నిష్కర్ష గా చెప్పిరి. మరియు ఈజిప్టుదేశపు "పిరమిడ్సు" మొదలగువాటి యందు కొంతకాలముక్రింద కాన్పించిన ఆర్యుల సంతతుల తాలూకు కొన్ని ఆనవాళ్ళను బట్టిన్ని, ఈజిప్టుదేశమువరకు హిందార్యుల రాజ్యములు వేదకాలమునాటికే వ్యాపించెననియు, భూగర్భమున

వెలువడిన పైరెండు పట్టణములును పురాతన హిందూ రాజ్యముల కాలూకు ముఖ్య పట్టణములేనని, పండితులనేకు లభిప్రాయపడిరి. ఇంతేగాక, యిందుకు ఋజువుగావా డెల్గాని యభిప్రాయానుసారము పాంచాలదేశస్థులే (ఫినిషియా వారనియు వారు లోకమున తమ రాజ్యముల నేర్పరచిరనియు; ఈ ఫినీషియనులను, గ్రీకువారు పోయినీశులనియు, రోమ్యులు వీరిని "పోయినీసులు", లేక "పునీసులు" అనియు, ఈజిప్టువారు వీరిని "పినాసాలు" లేక "పనగాలు" అనియు పురాతన వేదమునందును, హిందూగ్రంధములందును వీరిని పురాతనార్య సంతతులైనట్టియు, శక్తిసామర్థ్యములుగల పంచవంశసులనియు వీరేబంగారముదొరికెడి సింధునదీప్రాంతములందును, పశ్వగానము వ్యవసాయప్రాశస్త్యముగల ప్రదేశములందు పురాతన హిందునాగరికత స్థాపించిరనియు, యీ హిందూ ప్రముఖుల యధికారముక్రింద నొక బలిష్ఠమైన వర్తకసంఘు మేర్పడి. క్రీ॥ పూ॥ 630 వ సం॥ స, చీనా దేశ సముద్రతీరమునను, లంకాద్వీప సముద్రప్రాంతమునను, వాసస్థానముల నేర్పరచుకొనిరనియు వ్రాసిరి. యీ వైవిధ్యప్రమాణములవలన హిందూరాజ్యములు వేదకాలముననే [illegible] ఈజిప్టు మొదలు చీనాసముద్రము, లంకాద్వీపముపరకు వ్యాపించి నాగరికత వారివలననే దేశాంతరముల వ్యాపించినది నిజము. ఇదిగాక, పాశ్చాత్యదేశస్థులు కొందరిప్పుడే, ఆకాశవిమానములు విద్యుద్దీపాదులు ఆర్యుల పురాతన గ్రంథములయందున్న సంగతి తెలిసికొని, చేయుటకారంభించిరిగాన, వానియందు సంపూర్ణ పుణ్యము [illegible] కనూ సంపాదింపజాలకైరి. ఆర్యులు వేద కాలమున నాటికే ఆకాశ విమానములు చేయుటయు విద్యుద్దీపాదియం [illegible] యుటయు నేర్చినట్లు, భూగర్భము వెలువడిన పైరెండు పట్టణముల [illegible] న్నట్టి యంత్రాలయములుండిన కట్టడములు [illegible] గాక రాములవారు రావణసంహారానంతరము, సకలపరివార సహితముగ, లంకనుండి "పుష్పకమనెడి" యాకాశవిమానముపై వెలువడి అదినముననే యయోధ్య చేరినట్లు స్పష్టముగా వ్రాయబడియున్నది. [illegible] కాలమునాటికే అంతనాగరికులైరనెడి సంగతిని వినజాలని యసూ

యాత్రాస్వమానసులి వ్యాటినిసమ్మమని యనవచ్చును- అట్లనినంత మాత్రమున భారతీయుల పురాతనాధిక్యతకెంతమాత్రమును లోపము లేదు-ఆర్యులు ఆకాశవిమానముల మీదసంచరించు వారని కొన్ని గ్రంథప్రమాణములుకూడా కలవు-దమయంతీస్వయంవరమున కనేకులాకాశవిమానములపై వచ్చినట్లుభారతమునందును, ప్రస్తుతము చెన్నపట్టణము నందలి మైలాపూరనెడి ప్రదేశమున, బహుకాలము క్రిందట, నొకమహాభాగవతుడొక ప్రదేశమునకూర్చుండియుండగా నొకయాకాశవిమానపు నీడయాతనపైపడినందుల, శాభక్తునకుకోపమువచ్చినట్లు కొన్నిగ్రాంథికసంబంధములలో వ్రాయబడియున్నవి అమరములో "వ్యోమయానంవిమానోస్త్రీ" అనికాశవిమానములున్నట్లువ్రాసె. కాబట్టిభారతదేశార్యులిట్టి నాగరికస్థితిలోనికి ఆదివరకు రెండుమూడువేల సంవత్సరముల క్రిందటనే, భారతదేశమున నివాసమేర్పరచుకొని ప్రస్తుతముగా స్థిరనాగరికత స్థితిరావలయును గాన, వీరిదేశనివాసము క్రీ॥ పూ॥ 700 సం॥ క్రిందటనై యుండవలెకనీసము క్రీ॥ పూ॥ 6000 సం॥ కు తక్కువైయుండదు.

అబ్రహాము సంతతి యీజిప్టుదేశమున వృద్ధియగుట క్రీ॥ పూ॥ 2000 సం॥కు తక్కువేగాని యెక్కువెంతమాత్రమును కాదు-అబ్రాహాము సంతతివారు యీజిప్టునుండి లోకమున వ్యాపించిరనియు అందుముఖ్యముగా హిందూదేశమునందలి పూర్వకాలపు ప్రముఖులందరును, యీజిప్టుదేశస్థులేననియు, హిందూదేశార్యుల నాగరికత యీజిప్టుదేశమునుండి వ్యాపించినదనియు, మనదేశమునందలి సర్వవిషయములును, యేలనో యీజిప్టుదేశమున కంటగట్టవలచిగాబోలు రాములవారీజిప్టుదేశపు రెంపవఫరోయైన మూండలముకాబోలేయని కల్పనచేయుటతో తృప్తినొందక, బి. డేగారు తమరెండవసంపుటములో హిందూమతశాఖలందలి కొందరి మహనీయులకు దూషణలుగ, పరిణమించు విషయములనున్న హిందువులమతగ్రంధములందలి విషయములకును, అందలిచరిత్రలకును కేవలభిన్నముగ కల్పనచేసి ప్రచురించిన హంశము క్రింద గీతయడుగున విమర్శింపబడును. ప్రస్తుతమాలోచించుచున్న విషయములవలన యార్యులు హిందూదేశ

నివాసారంభము క్రీ॥ పూ 6, 7 వేలసంవత్సరముల క్రిందటనై నాకనీ సమైయుండ ననియు వారు విశేష నాగరికస్థితిలోనికి వచ్చియుండి రనే పాశ్చాత్య పండితుల యభిప్రాయము ననుసారమే పంజాబునుండి ఈజిప్టు వరకు వ్యాపించియుండిన హిందూ ఆర్యుల రాజ్యములలో, నార్యుల నాగరికత వ్యాపించెననియు, (18h లో తిలకుగారు కనిపించిన ప్రకారము హిందూ పారశీక, గ్రీకు గ్రంథములలోని, దేవతల పేర్లకును, వారి కృత్యములకు నెక్కువ పోలిక కన్పించుచున్నట్లు లోగడనే వ్రాయబడియె కాబట్టి పురాతనపు హిందూదేశ ప్రముఖుల పేర్లనే ఈ ప్రదేశస్థులు తమవారికి పెట్టుకొని ఆ పేర్లను సరిగా ఉచ్ఛరింపజాలక, రామస్వామి అనుటకు "రేమిసెస్" అనియు, దశరథుడు అనుటకు "దుషట్టు" అనియు, "అగస్త్యమహర్షి" అనుటకు "అగస్టస్ సీజర్" అనియు, "లోపాముద" అనుటకు "పిలిమూ" అనియు, తప్పుడు ఉచ్చారణలచేయుట కభ్యస్తపడిరి. పై వివిధ కారణముల వలన గ్రీకుదేశవాసులొక్కింతయైనను నాగరికతస్థితికి రాక పూర్వమనేక శతాబ్దముల క్రిందటనే మనవారు నాగరికతలో విశేష విఖ్యాతులైరని పాశ్చాత్యులే చెప్పిరి. ఈ విషయమై బ్రాహ్మణులు వ్యాపన చేసినది కాదు ఇత్యాదివిషయములనుగూర్చి బి. య్యేగారి రెండవ సంపుటాంశములనొకటి రెంటిని క్రింది గీతయడుగున చూడుడు. ఇక పైవిషయమేమనగా:—

బి. య్యే. గారు తమ రెండవ సంపుటములో వ్రాసిన విషయములు కేవల మీమామాంసపై వ్రాసినవియు, పరిశీలించుట కనవసరమైనవిగాన, అందు విషయ మిచ్చొక వ్యాసమును వ్రాయదలపక యందలి కొన్ని యసంగతములను మాత్రమిచ్చుట క్లుప్తముగనుటంకించెద-ఆ వెర్రియన:— శ్రీరాములవారు తండ్రిని సత్య సంధుని జేయుటకే 14 సంవత్సరముల వనవాసము చేయుటను పుంస్త్వములేని కార్యముగ కన్పించిరి. మనవారిలో కొందరు దేశాంతరులయొక్కయు, మతాంతరులయొక్కయు బోధనలకు లోబడి వృద్ధుడగు తండ్రిని దుఃఖ సముద్రములో పడద్రోచి, చండాలాన్న భక్షణము సేయు సద్బ్రాహ్మణ కులజాలు, పుంస్త్వముగల మహా శూరులుగా బోలు శ్రీరామ చంద్రులు పితృమాతృ భక్తి కలిగినట్టియు, శూరాగ్రేసరుడగునట్టియు, సధరుడగునట్టియు, రాజశ్రేష్ఠుని, రామాయణమును, నిష్పక్షపాతబుద్ధితో చదివెడి స్వీయదృష్టికలవారికి విశదముకాక మానదు-అట్టి మహా శూరాగ్రేసరుని పుంస్త్వములేని వాడనెడి వారెంతటి శూరులో చదువరులకే తెలియగలదు.

బి. య్యోగారిట్టి విషయము లేల వ్రాసియుందురని నేనాలోచించుచుండుగా, కొందరీక్రింది కారణముల చెప్పిరిగాని, నేనువాటిని నమ్మలేదు వారుచెప్పిన వేవనగా:—

హిందూదేశవాసులందరును ఈజిప్టునుండి వచ్చినవారుగ ఈజిప్టుదేశమున కంటగట్టదలంచి, హిందూ పురాణాదులలో చెప్పబడిన దశావతారములును ఈజిప్టుదేశమునకు చెందినవిగా కల్పనచేసి చెప్పుటయు, శాక్యవంశమ్ములైన బుద్ధుని వంశస్థులీజిప్టునుండి వచ్చినవారని చెప్పదలచి, గౌతమ బుద్ధుని పేరుండదలిగా తమశబ్దమును గోతమ శబ్దమనియు, దాని యర్థము వృషభరాట్టయు కాప చెప్పుటయు ఈజిప్టులో నొకచో పురుషగోప్యాంగము చెక్కబడియున్నట్లును. అది ఈజిప్టువారితో ధైర్యముగా యుద్ధము చేసినవారి పుంస్త్వమును తెలుపుటకు చెక్కబడిన గుర్తనియు, కొందరు యుద్ధము చేయలేక పారిపోవుటచే అట్టివారి పిరికితనమును తెలుపుటకు స్త్రీగోప్యాంగము చెక్కబడెననియు వీరేయిప్పుడు దక్షిణహిందూదేశవైష్ణవుల పూర్వులనియు, వీరి నిలువు బొట్టే స్త్రీ గోప్యాంగమనియు, నిట్టి యభాసకల్పనలు, విరోధములు వృద్ధిచేయు, కలహకారణము వారితలే గాని లోకోపకారవిషయములు కావు-ఇందులకు కొందరు కొన్ని విధముగ చెప్పిరి. వానినిచ్చో కొన్ని చినచి కలహములు వృద్ధియగును గాన. వీనాస్ట్రిను కాలమునకంటె బహుపురాతన గ్రంథములనుండి యూర్ధ్వపుండ్రమును గురించి ప్రమాణముల సంగ్రహముగ కాన్పించెద-అవెవ్వియన: (1) ఋగ్వేదము-"ఊర్ధ్వరేఖం ప్రదధదూర్ధ్వలోకం యాత్యంతే త్రైe" (2) యజుషి—కఠశాఖాయాం—"ధృతోర్ధ్వపుండ్రః కృత చక్రధారీ విష్ణుం పరం యన్మహాతో మహాంతం"— (3) శతపథ బ్రాహ్మణే శుక్లయజుర్వేదే-"............ఊర్ధ్వపు డ్రిమావిశేతస్మాద్వరేఖంభవతి త్రై e— (4) అధర్వణే-"హరేఃపదాకృతిమాత్మనోహితాయ మధ్యేఛిద్రమూర్ధ్వపుండ్రం ధారయతి సపరస్య ప్రియోభవతి। సపుణ్యవాన్ భవతి త్రై e— (5) భల్లశాఖాయాం "............ధృతోర్ధ్వపుండ్రోద్విజోత్తమః। కులంతారయతేనస్తసగచ్ఛేత్పర మాంగతిమ్. (6) వరాహోపనిష—"............శ్రీచూర్ణం శ్రీకరం దివ్యం శ్రియుత్పాంగసముద్భవం పుండ్రద్వయస్యమధ్యమధార్యం మోక్షార్థిభిర్నరైః" ఇట్లింక (7) వాసుదేవోపనిషత్తు, (8) కాత్యాయనోపనిషత్తు, (9) మహోపనిషత్తు (10) తైత్తిరీయోపనిషత్తు (11) పరాశరస్మృతి (12) సారసముచ్చయం, (13) శ్రీవేదవ్యాసులు, (14) ఆత్రేయమహర్షి, (15) భార్గవులు, (16) వసిష్ఠులు (17) భారద్వాజులు, (18) హారీతులు, (19) అత్రి, (20) సనత్కుమారులు: (21) నారదులు (22) విష్ణు (23) శాతాతపులు మొదలైన బహుపూర్వమహర్షులు ఊర్ధ్వపుండ్రధారణమావశ్యకమని చెప్పుటయే గాక, (23) భగన్మస్మృతి (24) స్మృతిసారసముచ్చయం (25) బోధాయనవృత్తి (26) స్మృతి సంగ్రహం (27) బ్రహ్మకైవర్తపురాణం (28) బ్రహ్మాండ పురాణం (29) స్కాందపురాణం (30) మత్స్యపురాణం (31) నారద పురాణం (32) పాంచరాత్రిచర్యాగమం మొదలగు నింకనేక గ్రంథములయందు ఊర్ధ్వపుండ్రమును గూర్చి

"బి-య్యోగారు స్వమతత్యాగముచేసి, ఖండాంతర వాసులవిమతబోధనలా బాల్యంబుగవిని, యామతంబు నందభిమానమును వేదవిహితస్వమతమునందు విరోధభావంబును అన్యమతబోధకులు పుట్టించుటచేనిట్లు, వ్రాసిరని యూహపడిరిగాని, నాయభిప్రాయమేమన పాశ్చాత్యపండితులనేకులీజిప్పు దేశచరితలనేకములు వ్రాసిన వాటిని, వీరువిశేషముగా చదువుటచే, నీవిధమున వ్రాసియుందురని నాకు తోచుచున్నది. ఏకారణముచేత వ్రాసినను యేకపత్నీవ్రతుడును, సకలసద్గుణసంపన్నుండును, జగదేకశూరుడునగు శ్రీరామచంద్రులను ముండలమూతాకోరును, దుర్బలుండునగు మ్లేచ్ఛుడునగు రేమిసిస్సు అనుటచేతను హిందువుల పవిత్ర గ్రంథమగు శ్రీమద్రామాయణము కేవలము కల్పితగ్రంథమనుట చేతను నా సేతుహిమాచల పర్యంతముండెడి. యన్నిశాఖల హిందువులకిట్టి వ్రాతలు హిందూమత దూషణయని తోపక తప్పదు. ఇందుచే నన్యోన్యమతాంతః కలహములును, అన్యోన్యమతదూషణా ప్రసంగములు మాత్రమే యేర్పడునుగాని దేశోపకారమే మాత్రమును కలుగజాలదు. ఇందులకొకటి రెండు నిదర్శనములీక్రింద చూడవగు అవెవ్వియనిన:— క్రీ॥ శ॥ 1899 సం॥న నొకపాశ్చాత్య క్రైస్తవ బోధకుడు నెల్లూరు స్టోన్‌హౌసుపేటలో నొకనాడు తన క్రైస్తవ మతమును గురించి చెప్పుటకు బదులుగా శ్రీకృష్ణుడు, చోరుడు దురాచారుడు ద్రోహియునని బహువిధ దూషణలు, తానుతన దేశమునందలి "బిల్లింగ్సుగేటునెడి" చేపల యంగడిని నేర్చినతిట్లను,

---

అత్యంత విపులముగను మనోహరముగను వ్రాయబడినవి. ఆవాక్యములన్నిటిని యీ సంగ్రహ వ్యాసమున వ్రాయుటకు స్థలము చాలదుగాన విరమించితి. పైన ఉదహరించిన, ఆత్రేయ, భార్గవ, వసిష్ఠ, భారద్వాజాదులు, నిసాస్త్రినుకంటె బహుపూర్వులనుట స్పష్టమేగదా- ఇట్లుండ పైనుండిన తర్వాత వాడైవనిసాస్త్రిసుచే నోడింపబడినవారిని తెలుపుటకై స్త్రీగోవ్యాంగము ఈజిప్టునందు రాతిపై చెక్కబడెననియు ఆద్దానినే దక్షిణహిందూదేశ వైష్ణవుల పూర్వులు ధరించిరని అన్యమత చిహ్నధారణలచేయు మందబుద్ధులగు దేశమును చెక్కియు దురు దూషణలను ప్రతి దూషలుండక మానవు- ఐకమత్యమును భారతదేశమున వృద్ధిచేయవలసిన యీ కాలమున మతదూషణలు చేసి అన్యోన్యాంతః కలహములను వృద్ధిచేయు వ్యాసరచన మొదట చేయు హారవ్యక్తులగుదురుగాన, బుద్ధివంతులెవ్వరట్టి దుర్వ్యసనము మానుదురుగాకయని నా ప్రార్థన. శ్రీ. శ్రీ శ్రీ.

ఆయూరి కాలేజి పండితులు విని "పండితేయునకు ఘుర్ఘురధ్వనిగాక మరేమియుండును అని చెప్పి, యీ క్రైస్తవుని దుష్టసంభాషణకు తగిన సమాధానము వ్రాసె. అందుకై కృష్ణునిపై దుష్ట దోషారోపణలు విని న సందిగ్ధచిత్తుల సందేహములు పోవుననియు, భక్తులకుత్సాహము కలుగుననియు, శ్రీకృష్ణలీలామృతమను 1[illegible]3 పుటల గ్రంథమును వ్రాసి, ముద్రించి ప్రచురించిరి. అందు 104 పుట మొదలుకొని పుట లలో వ్రాసిన విషయముల సంగ్రహించి, యీక్రిందకాన్పించెద

వివేకానందస్వామివారి శిష్యురాలైన సోదరి,నివేదితయనునామె యొక్క క్రైస్తవోపన్యాసమునందు వినిన దూషణలలో 5-6మాత్రమిం దుచూపబడె. 1 హిందూస్త్రీలు పైపైకి గౌరవింపబడినట్లు కానబడు చున్నారుగాని వారికి నిజమైన గౌరవము లేదు. 2 సాధారణముగా నందరు స్త్రీలవిషయమున, పురుషులు సహజములైన స్త్రీ నిందాత్మక పద్యములె వ్రాయుచున్నారు. 3 కూతురు పుట్టినయింటివారేడ్తురు. 4 స్త్రీ శిశువుల వ పుట హిందూదేశమున సర్వసామాన్యము 5 తమ యాడుబిడ్డలకు వివాహము చేయలేని తల్లిదండ్రులు దానికి మారుగా వారులంజలుగా నుండ దేవదాసికల జేతురు. 6 హిందూవివాహము లు నోట జెప్పరాని సంకేటి యశ్లీలములు (బండబూతులు) 7 హిందూ విధవలందరు సాధారణముగా వ్యభిచారము నందుండువారే ..... ఇవిగాక, మనగ్రంథములు బండబూతులట. మనయువకులు సిగ్గు మాలినవట మనవర్ణాశ్రమ ధర్మములు, భయంకరములట. ప్రజాసంరక్ష ణకై స్వార్థత్యాగము చేసినవాడు మనలో లేదట. ఆత్మయాకాశము వలె నిత్యమైనదనుటకంటె బుద్ధిమాలిన మాటలేదట. హిందూదేశము లో నీతి బోధించుపద్ధతియే లేదట. ఇట్టిదూషణలచే నీక్రిందివిషయము లాగ్రంథమున ప్రచురింపబడెను.

అవెళ్ళియన:—ఈక్రింది గీతయాడుగున ఆంగ్లభాషయందలి విషయములుగాక శ్రీకృష్ణలీలామృతమున 1[illegible] పుటయందిట్లు వ్రాయ బడియె:—(1) యేసుపుట్టినాడని క్రైస్తవులు చెప్పుసంవత్సరము తప్పు-అంతకు కొన్ని సంవత్సరములకు ముందే పుట్టెను (2) యేసు తలిపేరు మరి మారి| ఈమెను పెండ్లిచేసికొనినవాడు జోశసన్

నతడు పవిత్రగుణములుకలవాడు. యూదవంశమున "జోసెపుపండెర" యనియొక భ్రష్టుడుండెను. అతడుదొంగ. జారుడు. వీడు మేరీయందు కామాసక్తుడై, యామెయింటిముందుగా వచ్చుచు పోవుచుండుటే గాక యామెయింట్లో స్వేచ్ఛగా కలసిమెలసి యుంటువచ్చెను. ఇట్లని "Supher Toldath Jeshu" "సఫర్ టాల్ దాత్" అను హిబ్రూ గ్రంధమున వ్రాయబడియున్నది. బైబిలులోని మేరీకి, జోసెపు మగడనియు, మగనివద్దకు గర్భమునుధరించి వచ్చెననియు. యేసు కన్యాకుమారుడను కల్పితకధ క్రీస్తుశకము నూరుసంవత్సరములైన తరువాత క్రైస్తవమత గ్రంధముల చొప్పింపబడెనని యనేకులు క్రైస్తవులే యంగీకరించిరి. యేసు తల్లిమగని కిద్దరు తండ్రులట. ఒకడు హేలి, రెండవవాడు జేకబు యేసువంశమునకు మూల పురుషుడైన డేవిడ్డునకు, సాల్, అనువానికూతురొక భార్య, సాల్ చచ్చినపిమ్మట, దేవుడు సాల్ భార్యల నందరిని, డేవిడ్డునకు భార్యలగానిచ్చెనట, (అవురా నాదేవుడా) ఆపలడేవిడ్డు భార్యలను వాని కొడుకగు అబ్సలమ్ అనువానికి దేవుడిచ్చెనట. మరియొక చిత్రము; సారా అనునది అబ్రహాము అనువానితండ్రికి కూతురు అయినను దేవుడతనికే అమెనిచ్చెను అన్నకు చెల్లిలిని భార్యగానిచ్చిన దేవుడు పూర్వదేవుడేమో ఆలోచింపుడు అనునవి వ్రాయబడె.

ఇట్లు క్రైస్తవులు మొదట హిందువుల మతగ్రంధములను మతాచారములను, వారుపూజించెడి దైవముల నాక్షేపించుటచే హిందువులు, బైబిలునందలి యనేకలోపములను వెలిబెట్టి, వారి దురాచారముల నెన్నియో కాన్పించిరి. వానినన్నిటినిచ్చో వ్రాయుటకుస్థలము చాలనందున వీడితి. ఒకటి రెంటిమాత్రము గీతక్రింద కాన్పించెద.

"Bible in India by M. Jacollioth; Hindu origin of Christian idea chapter III". Every manuscript, every sanscrict work that falls into their (Christian missionaries) hands is immidiately condemned and consigned to the flames. Needless to say that the choice of these gentlemen always falls from preference upon those of highest antiquity and whose authenticity may appear incontestable.

- హిందూమతాభిమానులగు సోదర సోదరీమణులకొక విజ్ఞాపన -

మహాశయులారా! అన్యమతావలంబకులు; మనమతగ్రంథములనుగాని, మనము పూజించెడి, రామకృష్ణాది దైవములగాని, పలువిధములగు దూషణలచేసినచో నాగ్రహింపక, వారలకు తగుసమాధానంబుల చెప్పుటమంచిది. అట్టిదూషకులు మనపూర్వమహర్షులైన వ్యాస, పరాశర, బోధాయన, గుహదేవాదులకంటెగాని, త్రిమతాచార్యులైన శంకర, రామానుజ మధ్వాచార్యాదులకంటెగానినణుమాత్ర

Oh, they well know and especially the Jeusits the value of the works they destroy. Every new arrival receives a formal order, so dispose of all that may fall into his hands. Happily the Brahmins do not open to them the secret stores of their immense library wealth, philosophic and religious.

This destructive mania has born its fruits and it is exceedingly difficult, without extraordinary intimacy, to induce a brahmin to permit examination of the sacred works of his pagoda.

What wonder? For two centuries has this stupid and barbarous destruction continued and Hindus are warned to be suspicious.

I God kept Adam and Eve in the garden of Eden, planting a forbiddm tree also in their midist, whose mortal taste brought death into the world. Did God know if they eat the fruit of the forbidden tree, before hand, or not? knowing that they will eat, if he planted it he must be a wicked God-if he did not know before hand, he mnst be an ignorant God. If we all inherited death on account of Eves disobedience, why do animals, birds, trees die?

II Cain one of the two sons of Eve had a wife and she bore Enoch. Who is Cain's wife? No mention of a daughter to Eve is found in the Bible. Even supposing that she had a daughter, it is highly objectionable te cohabit with sister. If Eve had no daughter Cain must have cohabitated with Eve as the daughter of Lot cohabitated with their father.

III It is said those that belive in Jesus will go to heaven. It means that others go tohell; in other words, all that were born in 200 years before Christ and all the people of different nations though they are God fearing nations must go to hell because they are not Christians. How inconsistant are the teachings of Bible? In Robertson's Pagan Christ. "The Gospel account...the whole life of Jusus is **Apparently cooked up by latter ages"**.

మును గొప్పవారుకారు గాన అట్టివారి వ్రాతలను తృణప్రాయముగ త్యజించి, దూరముగ పరిత్యజింపుడు. అన్యదేశీయులగు మతబోధకులను మన దేశమునకు మహోపకారము సేయువారని యెవ్వరైనను భ్రమ పెట్టినచో, నట్టివాక్యములనిందు సుంతయు నమ్మజనదు. ఏలయన అట్టి యన్యమతబోధకులు ఉదరపోషణార్థమును, భార్యాపుత్రాదుల కొందరు వీడజాలక యైహికవాంఛల కొరకును నెలజీతముల తినుచు పనిచేయుచుందురు గాని మనలో యతులబోలె భార్యాపుత్రాదయైహిక వాంఛలతృణప్రాయముగ పరిత్యజించి, భిక్షాన్నము నొక్కప్రొద్దుమాత్రము భుజించుచు సన్మతబోధ సేయుటకై జీవించుదురు. అట్టి మన మహాపురుషులు నమ్మిన గ్రంథప్రమాణములను మనము తప్పక నమ్ముట మనకిహపరసాధనము. అవెవ్వియన బ్రహ్మాండ పురాణము.

"శ్లో॥ భక్తిస్మృక్తి ప్రదాయి నిభగవత్ శ్రీరామచంద్రస్యహే । లోకాః కామదుఘాంఘ్రి పద్మయుగళం సేవధ్వమత్యుత్సుకాః నానాజ్ఞాన విశేష మంత్రవితతింత్యక్త్వా సుదూరే భృశం రామంశ్యామతనుంస్మరారిహృదయే భాంతంభజధ్వంబుధాః॥ అనగా, "ఓలోకులారా! మీరజ్ఞానహీనులగువారు చెప్పెడి దుర్మంత్ర వాక్యములచే మోహపడక వాటిని దూరముగా పరిత్యజించి మీకు సర్వాభీష్టముల నిచ్చెడి శ్రీరామచంద్రుల శ్రీపాదముల సేవింపుడు. మన్మథద్వేషియగు శంకర హృదయము రంజింప జేసెడి శ్యామల పరదేహకాంతిగల శ్రీరామచంద్రుల భజింపుడు" అని ఇట్లు గ్రంథప్రమాణము లింక నెన్ని యోకలవు అందు 2-3 మాత్రమిచ్చో కాన్పించెద. శ్లో॥ శ్రీరామనామ సదృశే । మవశే చాపిసంగృణన్ । ముక్తింప్రాప్నోతిమనుజః । కింపునర్బుద్ధిపూర్వకం॥ కోటియజ్ఞ సమోరామ భద్రచంద్రేత్యయం మనుః । రామేతి రామభద్రేతి రామచంద్రేతి వామనుః। రఘునాథస్యనామాని యే గృణాంతిసరాభువి । విముక్తసర్వపాపాస్తే మోదంతేవిష్ణుమందిరే॥ శృణ్వన్ రామాయణంభక్త్యాయః పాదంపదమేవవాసయాతి॥ బ్రహ్మణస్థానం బ్రహ్మణా పూజ్యతేసదా॥ సులభము శ్రీరాములవారు హిందూమతస్థులకేగాక అన్యమతస్థులగు మహమ్మదీయులకును పాశ్చాత్య ప్రముఖులకును దర్శనమిచ్చినట్లు కొన్ని దాఖలాలు కాన్పించుచున్నవి.

హిందూమతస్థులలో "భద్రుడు" "కరబంధుడు" పోకలదమ్మక్క" "కంచర్లగోపన్న" మొదలగువారికిని మహమ్మదీయులలో "కబీరుదాసు" 17 వ, శతాబ్దమున హైదరాబాదు నబాబుగా నుండిన, "సుల్తాన్-అబూల్ హాసన్‌కుతుబ్షా" భద్రాద్రి రామాలయమును పడగొట్టించి, మశీదుగా చేయదలచినప్పుడు, నిశీథరాత్రియందు రామలక్ష్మణులాతని యంతఃపురమున ప్రవేశించి తలుపులుతట్టి లేపగా, సుల్తానాగ్రహోద్రిక్తుడై బైటికివచ్చి, వారియద్భుత దివ్యసుందర రూపముల చూడగానే, కోపమంతయుపోయి, మర్యాద చూపగా వారాతనితో మాట్లాడుచునే యంతర్ధానమై కాన్పించకుండుట కాశ్చర్యమునొంది వారురామలక్ష్మణులని తెలిసికొని భద్రాద్రి తాలూకాను రాములవారి యుత్సవాదులకిచ్చివైచె. ఇప్పటికిని నబాబుగారు సాలుకు రు 18000లు స్వామి వారి యుత్సవాదులకు ఖర్చుపెట్టుచున్నారు. ఇప్పటి నబాబుగారికి కూడాస్వప్నమందు సాక్షాత్కరించినట్లు కవదంతి వినియున్నాను.

పాశ్చాత్య ప్రముఖులును, తిరుచునాపల్లి మొదలగు ద్రావిడ జిల్లాలకు కలెక్టరుగానుండిన "ప్రైస్" అనెడి దొరగారు మధురాంతకపు చెరువుకట్టయెన్నిసారులు బాగుచేయించినను, ఆ చెరువులోపడెడి కొన్ని యేటి ప్రవాహముల పోర్లువలన ప్రతిసంవత్సరము చెరువుకట్ట తెగిపోయి యూళ్ళు వరదలపాలగుచుండుటచే తిరిగీకట్ట తెగిపోకుండినచో, ఆచెరువుకట్టపై బహుశిక స్థులోనుండిన తటాక పాలకస్వామి యనెడి బహుపురాతన రామాలయమును బాగుచేయించెదనని మొక్కుకొని, వర్షాకాలములో నాయూరనే మకాముచేసియుండంగా నొక యర్ధరాత్రియందు ఖండవర్షముకురిసి చెరువు తెగిపోయినట్లొక హాహారుధ్వని వినరాగా, కాగడాలువేసికొని కొంతమంది జనముతో దొరగారు చెరువుకట్టపైకి పోయెనట. ఆకట్టపై ధనుర్ధారులై యిద్దరాజానుబాహులైన దివ్యసుందరరూపులు కట్టపై పహారుచేయుచుదొరగారికి మాత్రము దర్శనమిచ్చినందున దొరగారు మోకాళ్ళపై నిలబడి రామలక్ష్మణులని యెరింగి ప్రార్థింపగా దగ్గరనున్నవారాశ్చర్యము నొందిరి. కట్టతెగబడక మంచిస్థితిలో నుండెను దొరగారా

రామాలయమును బాగుచేయించి శాసనమును వేయించిరి. ఆశాసన మిప్పటికి నున్నది.

బందరులో కలెక్టరుగానుండి నోబిల్ గారి మునిషీగానుండిన బుక్కపట్నం తాతాచార్యుల వారియొద్ద సంస్కృతాంధ్రములు చదివి విశేషపాండిత్యమును సంపాదించిన బ్రౌన్ దొరగారు విశేష రామభక్తులనియు, ఆయనకొకసారి శ్రీరామ దర్శనమైనప్పుడు విశేష ముస్ఖలితముగావించి సంస్కృతశ్లోక రూపమున శ్లో॥ సుకృతం సమస్తా కించిద్దుష్కృతం స్వేచ్ఛయాకృతం । నజానే జానకీజానే యమమాహ్వానేకిము త్తరం॥ అనగా ,,ఓ జానకీరామ! సత్కార్యము లేమియు నేను చేయలేదు దుష్కార్యములు స్వేచ్ఛగా చేసితి, యముడు పిలిచినప్పుడేమి చెప్పవలెనో తెలియకున్నది,, అని పశ్చాత్తాపపడెనట.

బందరులో మరియొకప్పుడు కలెక్టరుగానుండిన ,,రాబర్ట్సన్ దొరగారి ప్రయత్నముచే రాబర్ట్సన్ పేటలో రామలింగేశ్వరస్వామి గుడియు శ్రీరంగనాయకస్వామివారి గుడియు కట్టింపబడి నేటివరకు నవిచ్ఛిన్నంబుగా నిత్యపూజలుజరుగుచుండుటయు, తిరుచనాపల్లి జిల్లాకొకప్పుడు కలెక్టరుగా నుండిన ,,వాలీసు,, దొరగారు భార్య నిండు గర్భిణిగానుండి గుర్రపుబండిపై నుభయులు శ్రీరంగమున పోవుచుండగా గుడిసమీపమున నొక గుంటలో బండితల్లక్రిందై పడుటచే దొరగారు భయపడి భార్యకేయపాయమును లేక పుత్రుడు కలిగినచో స్వామివారి పేరు పెట్టెదనని మ్రొక్కుకొని, బసకుపోయిన వెనుక, భార్యా సుఖప్రసవమైనప్పుడా శిశువునకు "రంగవాలీసు" అని నామకరణము చేయుటయు మిగుల యాశ్చర్యకరములైన నిదర్శనములు. విశేషవిద్యావంతులును దేశపరిపాలనలజేయు బుద్ధిప్రతిభాశాలులైన అన్యమతస్థులు తగిన నిదర్శనములు లేక, మన దైవములైన రామకృష్ణాదుల పూజించుటయు, దేవాలయ నిర్మాణములు చేయుటయు, రామాదుల నిత్యపూజాదులు శాశ్వతముగా జరుగగలయేర్పాటు స్థిరముగాచేయుట తటస్థించెను. అన్యమతస్థులకును పాశ్చాత్యప్రముఖులుకూడా విశేషభక్తికలుగునంతటి ప్రభావము శ్రీరాములవారియందుండుటచేతనే, ఆసేతుహిమాచలపర్యంతమున్న నగరము

లందును, పట్టణములందును యేమలకులపై చిలుకు గ్రామములందును, రామాలయ నిర్మాణములును, నిత్యపూజారాధనలు, రామభజనలును, రామాయణపారాయణలును, రామకోటిరచనలును, రామనాటకములును, రామహరికథలును మొదలగునవి జరుగుచున్నవి. రాములవారు సామాన్యమనుష్యమాత్రుడే అయినగాని తక్కిన రాజులవంటి రాజమాత్రుడే అయినగాని, లోకమునందెట్టి రాజాధిరాజుల విషయమును జరుగని పైనుదహరించిన నిత్యపూజాదులు రాములవారొక్కని విషయమై మాత్రమే నేటివరకు జరుగుచుండుటయును, రామనామమును అన్ని ప్రదేశములలో అన్నిజాతుల హిందువులు స్త్రీపురుషాదులందు బహుమందికిని గ్రామములకును, గృహాదులకును, పెట్టుకొనుటకు కారణమేమైయుండును? అయిన భగవదవతారముగా బుద్ధి చేయుని రూఢియగుచున్నది. కాబట్టి మనపూర్వకాలపు ఋష్యాదులును మనమతకర్తలును మనపెద్దలును అనాదికాలమునుండియు పూజించుచు వచ్చుచుండిన రాములవారిని పూజించకూడదనియు మతాంతరులెవరైననినచో మనపూర్వుల యాచారమును విడువరాదు.

అయితే, రూపములేని భగవంతుని కేదియో ఒకరూపమును కల్పించినచో, నది యబద్ధరూపము కాదా? యనియు, నట్టియబద్ధపు కల్పనచేసినందుకు పాపమును, అందుచే నరకమును కలుగకుండునా యనియు, కొందరు ప్రశ్నించెదరు. అట్లయినచో, కంఠములోనుండి పుట్టెడు ధ్వనులకు స్వభావసిద్ధముగా, నేవిధమైన రూపముండదు గదా? అట్టిధ్వనులకు "అ" "ఇ" "ఉ" మొదలగు ననేకరూపము లన్ని దేశస్థులు వారివారికితోచిన రూపములు వారుకల్పనచేసిరిగదా? అవి యన్నియు జనులు కల్పించిన యబద్ధరూపములే గదా? అట్టి యబద్ధప్రకల్పన చేసినందున పాపమును, నందుచే నరకమును గలుగవలెను గదా? ఇందువల్ల లోకమునందలి యందరు దేశస్థులకు నన్నిమతములవారికిని, నరకము కలుగునా? జనుల మనస్సునందు జ్ఞాపకముంచుకొనవలసిన యీ ముష్మిక విషయములను గురించియు, పూర్వకాలపు మహానుభావుల చరిత్రాది విషయములను గురించియు, భగవదారాధన విషయములను గూర్చియు, ప్రతి దేశస్థులకును, ప్రతిమతస్థులకును

తమతమ భాషలలో మతగ్రంధములు చిరకాలముక్రిందట యేర్పడి యున్నవి. ఆయాగ్రంధములు తమ తమభాషాక్షరపజ్త్రితో వ్రాయబడియున్నవి. ఆయాదేశముల యక్షరములన్నియు కంఠమునుండి వెడలుధ్వనులను తెలియజేయుటకై, కల్పింపబడిన గుర్తులేయని యందరికి తెలిసినవిషయమే. ఆయినను పూర్వసద్గ్రంధములందలి నీతలను మనుష్యుల మనస్సులకు జ్ఞాపకముచేసి, వారిని నీతిపరులుగ జేసి లోకోపకారముచేయుటకై కల్పింపబడిన గుర్తులుగాని, అబద్ధమాడవలెననిగాని, లోకమును మోసము చేయవలెననిగాని కల్పింపబడినవికావు. అట్లే దేశపటములవ్రాయించి, అందు సీమదేశమునో, హిందూదేశమునో ఏనదినో, పట్టణమునో, పర్వతమునో చూపుమని విద్యార్థి నుపాధ్యాయుడడుగగానే, ఇది సీమయనియో, హిందూదేశమనియో, మరియొంతరిస్థలమనియో చెప్పి చూపును. అవి నిజమైన స్థలములుకాకున్నను వానిని చూచుటతోనే, నిజమైనస్థలములు లోకమునందేవెక్కల నెచ్చెచ్చటనున్నవిన్ని, యెవరెవరికి చెందినవిన్ని, వాటిని గురించిన యితర విశేషములును మనస్సులకు స్ఫురించును. అట్లే దేవాలయమునకు వెళ్ళి, విగ్రహదర్శనముచేయగానే వైకుంఠమునందుండెడి శ్రీమన్నారాయణుండే సర్వవ్యాపియై యంతటను వ్యాపించియుండు భగవంతుడను విషయము మనమనస్సునకు స్ఫురించుటయు, భగవంతునియందు భక్తి కలుగుటయు తప్పకనేర్పడును. కంఠమునందలియొక ధ్వనికై కల్పింపబడిన యొక యక్షరము, వంకరగానున్నదనిగాని, కుంటిగనున్నదనిగాని యాక్షేపణచేయక యాయక్షరమువల్ల తెలియుధ్వనిని మాత్రమే జనులుచ్చరింతురు. అట్లేయొక దేవాలయమునందలి యొకవిగ్రహము కొంతసింహాకారముగాను, కొంతమనుష్యాకారముగను, లేక జగన్నాధమునందలి యాలయములోని విగ్రహము, కేవలమనుష్యాకారమూ పాదహస్తమును కలిగియుండలేదని, యవ్యక్తుడగు భక్తుడుకూడనునుకొనక భక్తరక్షకుడగు భగవంతుడు భక్తులను రక్షించుటకే భక్తుడెట్టిరూపమున భగవంతుని పూజించిన నట్టిరూపముతోనే యాభక్తునికోరికలీడేర్చునని నమ్ముదురు. ఋగ్వేదమునందును నట్లేచెప్పబడియున్నది. ఋగ్వేద,

ఐతరేయ, తృతీయారణ్యక, ద్వితీయాధ్యాయ, తృతీయఖండంబున:-
"హ్యేతంహ్యేవబహ్వృచా మహత్యుక్థే... సర్వేష్వేతమే బ్రహ్మే
త్యాచక్షతే" ఇందుకు శ్రీ సాయనాచార్య భాష్యానుసారము, అర్థము
హోతలగువారు, భగవంతుని ఆధ్యాత్మాధి దైవతంబులందున్నవాని
గ ధ్యానింతురు" అనియారంభించి, "పృథివ్యాది సర్వభూతంబులందు
ను నాయాఫలాపేక్షులగువారారాధింతురు,, అనియు, శతపథబ్రా
హ్మణ షోడశఖండంబున:-"తమేవమస్మి రిత్యధ్వర్యవ ఉపాసతే... దేవ
జన ఇతిదేవజనో రూపమితి— సనంధాయాధో పాసతే తదేవభవతి
తద్ధైనాన్భూత్వాభవతి తస్మాదేనమేవంవిద్వత్స ర్వైరేవైతైరూపాసీ
సర్వగ్ంహైతద్భవ సర్వగ్ం హైనమేత భూత్వావతి" అనగా,
యజుర్వేదాధ్వర్యులు పరమాత్మనగ్నిగాను దేవజనముగాను, గంధ
ర్వులు రూపమునుగాను పరమాత్మను పూజింతురు—ఎవ్వరెవ్వరే
యే విధముగా ధ్యానింతురో, ఆయారూపములనొంది, వారివారి
నాయారూపములతోనే పరమాత్మ రక్షించును. సర్వవిధములను
పాసించిన, సర్వవిధములై రక్షించును." అని ఋగ్వేదమునంతటి
యుద్గ్రంథమే చెప్పుచుండగా మతాంతరులు, మాయువకుల మన
స్సుల చెడగొట్టుటకు చేయుదుర్బోధల పరిగణింపక, వేద ప్రమాణమే,
సర్వోత్కృష్టమైనదని స్వమతాభిమానులెల్లను నమ్మియాచరించవ
లె. ఒక దేశపటములో ఏదైననొక మహాగొప్పపట్టణమును చూచి
గానే ఆపట్టణమే దేశమున నేవైపుననుండునదియు, దాని వైశాల్య
మును, జనసంఖ్యయు, దాని ప్రాధిక్యతయు మొదలగు విశేషములన్ని
యు, మనస్సునకు గోచరమై యాశ్చర్యపడునేగాని, యాపట్టణముకూ
డానల్లని చుక్కవలెనుండునని, యెట్టిమూర్ఖుడుకూడా దానినవమానిం
పడు. ఇట్లుండగా కొందరు మతాంతరులు తమ మతమునుగూర్చి
యితరులకు చెప్పుటకు మారుగా మనమతమున నేక విధముల దూషిం
చుట మనవిగ్రహారాధనను హేళనచేయుచు, ముఖ్యముగా జగన్నాథ
క్షేత్రమునందలి, దారు విగ్రహ రూపమును, ననేక పుస్తకములలో
నాక్షేపణబుద్ధితో నచ్చొత్తించి ప్రచురించుటను నా బాల్యమునుం
డియు చూచుచున్నాను. శ్రీమహావిష్ణువు, సర్వవ్యాపియు, భక్తవత్స

తననే రూపునిగ నారాధించినను, భక్తులకు మహోన్నత మగువిష్ణు సాయుజ్యము నిచ్చెడి కరుణా సముద్రుడని విమతవాదులు గ్రహింపజాలక మనపూజావిధానములవారు నిందించినను, వాటినించుకంతయు పరిగణింపక మన వేదప్రమాణమునే నమ్మియుండవలె. పురుషోత్తమక్షేత్రంబనంబడు జగన్నాథక్షేత్రము నందలి విగ్రహమును గూర్చి, ఋగ్వేద, తృతీయ పాఠక, అష్టమాష్టక త్రయోదశానువాకంబున :— "అదో యద్దారుప్లవతే - సింధోఃపారే అపూరుషం - తదారభస్వదుర్హణో తేనగచ్ఛ పరస్తరం" అనగా, "దూరదేశమున నున్నట్టియు, పురుషోత్తమనామధేయముగల దారుస్వరూపమగు దేవతావిగ్రహము, సముద్రతీరమున జలమున తేలుచున్నది. ఎవరిచేతను వధ్యుడవుగానట్టియోస్తోతా నీవు వాని నుపాసింపుము. దారుమయమగు ఆదేవతా విగ్రహమును నీ వుపాసించి, అతిశయముగ దాటదగిన సర్వోత్తమమైన విష్ణురూపమును బొందుము" అని, (విద్యారణ్యభాష్యము ననుసరించిన గ్రంథము) విగ్రహారాధన చేయుటచే సత్ఫలమే కలుగునని ఋగ్వేదప్రమాణము లింకనుకాన్పించుచున్నవి. గ్రంథవిస్తరభీతిచే నిచ్చో వ్రాయ మానితి.

ఇక మనము విగ్రహారాధన చేయువారమని యాక్షేపించెడి మతాంతరులు చేయునదేమియో కొంచె మాలోచింపవలెను- ఏడవ ఎడ్వర్డు ప్రభువుగారి పట్టాభిషేక మహోత్సవము వచ్చినపుడు, బెజవాడ మిషను పాఠశాలా ప్రధానోపాధ్యాయునుగా నుండిన యొక పాశ్చాత్యక్రైస్తవ మిషనేరి, అంతకుముందు ప్రతినిత్యమును మన బాలురకు విగ్రహములను గౌరవించుట మహా దోషమని చెప్పుచుండియు, ఆపట్టాభిషేక మహోత్సవ దినమున, ఆంగ్లేయ ప్రభువుల జండా యెత్తైన ప్రదేశమును నొక కర్రకు కట్టించి, పాఠశాల యందర బాలురందరిని, జండా కెదురుగా నిలబెట్టి యాజండా కా పిల్లలచే, మూడుసార్లు, కుడిచేతులతో సలాములు పెట్టించె - మరునటి దినము దొరగారిని కొందరు పైతరగతుల పిల్లలు, క్రిందటి దినము మాచే గడకర్రకును, రంగులగుడ్డలకును సలాములు పెట్టించితిరిగదా అందుల యర్థమేమో మాకు తెలియుటలేదు. వివరముగా చెప్పగోరెదమని

యడుగగా, దొరగారిట్లనిరి. ఆరంగు గుడ్డలతో కట్టబడినది, మన దేశ పాలకులైన యాంగ్లేయ ప్రభువుల ప్రభుత్వ చిహ్నమును తెలుపు నట్టి జండా. ప్రతి దేశప్రభుత్వమువారి కొక్క విధమైన జెండా యుండును. ఆయా ప్రభుత్వ చిహ్నములకు చేయు గౌరవము లాయా ప్రభుత్వములకు చేసినవి యగుచున్నవి. గాన. మనము నిన్న చేసిన గౌరవమాంగ్లేయ ప్రభుత్వమునకు చేసితిమని గ్రహింపవలెననియె. ఇట్లే భగవద్విగ్రహమునకుమనము చేయు గౌరవము భగవంతునియనంత కళ్యాణమగు వైభవాదులకై చేయుచున్నామని, మతాంతరు లేల గ్రహింపజాలరు."

ఒకప్పు డెడ్వర్డు ప్రభువుగా రిటలీ దేశమునకు వెళ్ళినప్పుడా దేశస్థులాయన బండినుండిదిగి నడచుమార్గమున బట్టపరిచి, చివర నొకచోటబట్టలుచాలనందున, యిటలీవారి పాతజెండా గుడ్డను పరచినట్టును, ఆయనంతదూరమును బట్టలపైనడిచివచ్చి, జెండా గుడ్డ వద్దకువచ్చినపుడు, దానిపై యడుగిడక అవతలికిదుమికినట్లునువింటిమి. అట్లాయన జెండాగుడ్డను త్రొక్కజాలమికి కారణము, ఇటలీ దేశ ప్రభుత్వమువారి యెడలగౌరవము చూపుటని, నూలుగుడ్డపైగౌరవము గానాదలచికాదని, మూర్ఖులుగూడా గ్రహించువిషయమే.

క్రైస్తవ మతస్థులుకొందరు తమగృహములందును, ప్రార్థనా మందిరంబులయందున తగిలించెడి, తమయేసుక్రీస్తుప్రభువు విగ్రహమునకు మనవారెవరైన నొకపుష్పమాల తగిలించినచో సంతోషమును, అలుకుగుడ్డపేలికనుతగిలించిన నాగ్రహమును రాకమానదు- గౌరవాగౌరవములు కాకితపుబొమ్మకు గాదనియు తమప్రభువునకు చేసినట్లే తలంచుదురు.

పూర్వకాలమందొకప్పుడు కనోజి దేశపురాజు తనకుమార్తె స్వయంవరమునకు, దేశములోని రాజులందరిని పిలిపించి, తనవిరోధి యగు పృథ్వీరాజునకు బదులుగా నొకమంటి బొమ్మను, తలవాకిటి యొద్ద నిలువబెట్టించి, లోపలికి వచ్చువారా బొమ్మపై నుమ్మివైచి రమ్మనె. మారువేషముతో నిదియంతయు దూరమునుండి పృథ్వీరాజు చూచుచుండె. కనోజిరాజుకూతురు వచ్చినరాజుల నెవ్వరివరింపక తన

చేతిపుష్పమాల నామంటిబొమ్మ కంఠమునందుంచె. వెంటనే పృథ్విరాజు గుర్రము నెక్కి పరువున వచ్చి యామెను తనగుర్రముపై నెక్కించుకునపోయి గాంధర్వ వివాహంబున పెండ్లిచేసికొని, తరువాత పెద్ద సైన్యముతో వచ్చి కనోజి రాజునోడించి తననూతనభార్య ప్రార్థించుటచే కనోజి రాజును చంపక వదిలివేసె. తనకై నిలువబెట్టిన మంటిబొమ్మ నవమానించుటచే, కనోజిరాజుపై యాగ్రహమును, రాజకుమార్తె పుష్పమాల నాబొమ్మమెడయందు తగిలించి నందుకు పృధ్విరాజునకామెపై సంతోషమేలకలిగెనో యోచింపుడు ఇచ్ఛోద్దేశ్యముతో చేయుచున్నదియు కనుగొనుటకు శక్తిగలవాడేగాన, మతాంతరుల చేయు దూషణల తృణప్రాయముగ నిరసించి. మన శాస్త్రవిధుల మాత్రమే గౌరవించి భక్తితో నాచరించవలె.

అయితే తమకు దేవుడిచ్చిన సత్యవేదమని చెప్పుకొను కొందరి మతాంతరుల గ్రంథములయందు విగ్రహారాధన చేయకూడదనియు మరికొందరి గ్రంథములలో విగ్రహము లెక్కడ కనుపడినను నాశనము చేయవలసినదని దేవుడాజ్ఞాపించి నట్లుండుటయు, మన వేదగ్రంథముల యందు విగ్రహారాధన చేయుమని విధించుటయు, నిట్లన్యోన్య విరోధ వచనములన్ని దేవుడు చెప్పిన వేయనినమ్మవగునా? యనియు, పైభేద వచనములలో నేదియో యొక్కటే సత్యమును, దేవుడు చెప్పినదియు నైయుండగాని రెండును సత్యములై యుండవని యడుగువారలకే మైన సమాధానముండునా యనియు, ప్రశ్నించువారలకు తగుసమాధానములు లేకపోలేదు. ఎట్లన:— పారసీ, యువన పాశ్చాత్య దేశజనులుకొన్ని శతాబ్దముల క్రిందట దేవుని పూర్తిగా మరచిపోయి, విగ్రహముల మాత్రమే పూజింపసాగిరి. ముఖ్యముగా అరేబియా దేశము నందలి మక్కాపట్టణము నందుండెడి కాబాయనెడి దేవాలయమునందొకప్పుడు దేశమున ప్రబలియుండిన యనేకవిధములైన జాడ్యములలో నొక్కొక్క విగ్రహమును నిలబెట్టి, యాయారోగములు వచ్చినవారలాయారోగ దేవతలకే మ్రొక్కుచుండిరి గాని, భగవంతునినొక్కడైన యారాధించుటలేక, భగవదారాధనను పూర్తిగా మరచిపోయిరి

అట్టివారికి విగ్రహారాధన పూర్తిగా నిర్మూలనముచేసి, భగవదారాధన నెలకొల్పినగాని, జనులకును భగవద్భక్తికలుగనేరదు. అందుచే వారిగ్రంథములయందు, విగ్రహము లెచ్చటకనుబడినను నాశనముచేయుమనియు, మరికొందరి గ్రంథములలో విగ్రహారాధన యెంతమాత్రమును చేయకూడదనియు వ్రాయబడియె ఆర్యులు విగ్రహారాధన భగవదారాధనకు సాధనముగా నేర్పుచుకొని, భగవద్భక్తివృద్ధియగుటకును, భగవంతుడు సర్వవ్యాపియు, అనంత కళ్యాణగుణపరిపూర్ణుడును, భక్తవత్సలుడును, భక్తాభీష్టప్రదాతయు, అనెడి విషయములన్నియు, భగవంతునిగూర్చి జనము శాఖాచంద్రన్యాయముగ తెలిసికొనిసద్గతిపొందుటకు భగవద్భక్తిసాధ్యముగమాత్రమే మన దేశస్థులేర్పరిచికొనిరి. శాఖాచంద్రన్యాయమనగా, పాడ్యమునాటి చంద్రకళ బహుస్వల్పముగానుండి, యెవరికో ఒకనికి మాత్రము కాన్పించి, బహుమందికి కనుపడ నప్పుడాతడా చంద్రకళను వారలకు చూపింపదలచి, ముందుగా ఆవైపుననున్నట్టియొక చెట్టును న్ను, తరువాత ఆచంద్రకళకు నూటిగానున్న పై చెట్టుశాఖనుచూపి, ఆశాఖకు తిన్నగా ఆకాశమును చూడుడని చెప్పినమీదట, వారందరా శాఖకు నూటిగాచూచి, చంద్రకళ కాన్పించి నందుల కత్యంతానంద భరితులగుదురు. ఇచ్చో, వృక్షశాఖ, పాడ్యమినాటి చంద్రకళను తెలుసుకొనుటకు, సాధనమేగాని, వృక్షశాఖ చంద్రకళ కానేరదు అట్లేమన దేవాలయములందలి శిలావిగ్రహముయొక్క సమస్త ప్రదేశములందును, అట్లేసమస్తమునందున వ్యాపించియున్న, సర్వవ్యాపియగు భగవంతుని గూర్చిన యావద్విషయములకు జనులు పూజించ గలందుకు సాధనములుగ చేసికొనిరేగాని, మతాంతరుల వలె భగవంతుని మరువ లేదుగావున, వీరిని విగ్రహారాధన చేయుమని, భగవంతుడు, వీరివేదములందును, మతాంతరులు, భగవంతుని మాటయే మరచిపోయి విగ్రహముల మాత్రమే కొలుచుచుండుటచే, వారలను, విగ్రహారాధన చేయవద్దని వారిగ్రంథములందునను, వ్రాయించెనని, బుద్ధిమంతులు గ్రహించుటయుక్తము.

ఇంతేగాని, లోకమునందలి వివిధ మతావలంబకులు, తమ



తము, మతగ్రంథములును, మతసిద్ధాంతములును స[illegible] తామా నమ్ముచున్నను, యితర మతముల వారుకూడా [illegible] వారి మత గ్రంథములును మతసిద్ధాంతములును సత్యములని నమ్ముటకు, వారలకుకూడా, తమకువలెనే హక్కు కలదని యనుకొను న్యాయబుద్ధిగల వారలకు ధర్మముకాని, తమ మతముమాత్రమే స[illegible] యన్యుల మతములను, వారి యాచారములను, వారి మత [illegible]లను, వారారాధించు దైవములను, పూజావిధానములను, దూషించుటయు, దూషణవ్యాసముల వ్రాసి ప్రచురించుటయు, దేశక్షేమమున కమితమైన హానిగలుగునని బుద్ధిమంతులు గ్రహించి యట్టి యన్యదూషణలు పూర్తిగా మానుట న్యాయము వలయుఁ, ఒక మతావలంబకులన్యుల మతసిద్ధాంతాచారాదుల దూషించినచో నన్యులును, మొదట నకారణముగా దూషించిన వారి మతాచార సిద్ధాంతాదుల నూరురెట్లెక్కువగ దూషింపకమానరు ఇందుచే, ఐకమత్యము దేశమునందు వృద్ధికావలసియున్న ప్రస్తుతకాలమునందు ఐకమత్యము చెడిపోయి, దేశక్షేమమునకు భంగముకలుగును, దేశాంతరవాసులు కొందరట్టి దూషణలు చేసినను, భారతదేశీయులమగు మనకు మతసిద్ధాంతాది భేదములనేకములున్నను, మనలోమన మొకరి మతాచార సిద్ధాంతాదుల మరియొకరు దూషించుకొని, అంతఃకలహములను వృద్ధిచేసికొని, ఐకమత్యభంగము కలిగింపక, దేశక్షేమమునకై యైకమత్య వృద్ధికి కలిగించు కార్యములు మాత్రమే చేయవలెనని, యోగ్యులగు భారతీయులనందరి నత్యంతవినయ విధేయతతో ప్రార్థించెద.

శ్రీ శ్రీ శ్రీ

Extracts f.om a Northern Indian scholar's book:—(1) "He that willtnot reason is a bigot" (2) "He that cannot is a fool." (3) "He that dares not is a slave."

"The Christian missionaries revile, in the most light-hearted fashion the Hindu gods, the goddesses and religious usages" ...."a person like Christ has never lived. We have no other evidence to prove that he lived than the account given in the fourGospels"............"The Christian missionaries are not ashamed to bring forward Suetonius n authority." &c, &c,

బ్రహ్మసూత్రములు

త్రిమతభాష్యానుసారము

ప్రథమాధ్యాయము

నాలుగు పాదములు